# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా
రిపోర్టర్లు కావలెను
అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును
ప్రజాక్షేత్రం
కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక - 186 | హైదరాబాద్ | మంగళవారం | 07- 01 -2025 | పేజీలు - 6 | వెల.4/-


# అందుబాటులోకి
# ఆరాంఘర్- జూ పార్క్ ఫ్లై ఓవర్



- లాంఛనంగా ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి
- దివంగత మన్మోహన్ సింగ్ పేరు పెడుతున్నట్లు ప్రకటన
- మోడీతో కొట్లాడాల్సి వస్తే కొట్లాడతా..
- అసదుద్దీన్‌తో కలవాల్సి వస్తే కలుస్తా
- అభివృద్ధి కోసం ముందుకు వెళ్లడమే ధ్యేయం
- ఓల్డ్ సిటీ కాదు..ఒరిజనల్ సిటీ అన్న రేవంత్
- రెండో అతిపెద్ద ఫ్లై ఓవర్‌కు ప్రారంభోత్సవం
- పాతబస్తీ అభివృద్ధిలో ఎంతో కీలకమన్న ఎమ్మెల్యే అక్బరుద్దీన్

2 లో

## రాష్ట్రంలో ఓటరల్ సంఖ్య 3,35,27,925

- వివరాలు వెల్లడించిన తెలంగాణ ఎన్నికల సంఘం

హైదరాబాద్, జనవరి 6(ప్రజాక్షేత్రం:

పంచాయతీల ఎన్నికలకు షెడ్యూల్ రాకముందే అధికారులు ఏర్పాట్లను ముమ్మ రం చేస్తున్నారు. సవరించిన ఓటర్ల జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఓటర్ల జాబితాను రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి ప్రకటించారు. ఈ నివేదికలో మిగతా 2లో...



## కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు

హైదరాబాద్, జనవరి 6(ప్రజాక్షేత్రం:

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. విచారణ కు రాకపోవడంతో మళ్లీ నోటీసులు ఇవ్వాలని ఏసీబీ నిర్ణయించినట్లు సమాచారం. నోటీసులు ఇచ్చి విచారిం చాలని ఏసీబీ అధికారులు భావిస్తున్నారు. న్యాయవాది సమక్షంలో విచారణ చేయాలని కేటీఆర్ కోరుతున్నా రు. ఇప్పటికే కేటీఆర్ క్వాష్ పిటిషన్ తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. ఫార్ములా-ఈ కార్ రేస్ మిగతా 2లో...



# చైనా విజృంభణతో భారత్ అప్రమత్తం

- శ్వాసకోశ వ్యాధుల మాదిరే ఉంటుందని వెల్లడి
- ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్న కేంద్ర ఆరోగ్య శాఖ
- కోవిడ్ ప్రోటోకాల్ పాటించాలని రాష్ట్ర ఆరోగ్యశాఖ సూచన

న్యూఢిల్లీ/హైదరాబాద్,జనవరి6(ప్రజాక్షేత్రం:

చైనాలో హ్యూమన్ మెటానిమోవైరస్ విజృంభిస్తోన్న వార్తలు వస్తోన్న నేపథ్యంలో.. భారత్‌లోనూ ఈ కేసులు వెలుగు చూడటం కలవరపాటుకు గురిచేస్తోంది. దీనిపై స్పష్టతనిచ్చిన కేంద్ర ఆరోగ్య శాఖ.. భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా హెచ్‌ఎంపీవీ ఇప్పటికే వ్యాప్తిలో ఉందని తెలిపింది. మిగతా శ్వాసకోశ వైరస్‌ల మాదిరిగానే ఉంటుందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొంది. అయితే మిగతా 2లో...





## త్వరలో బుల్లెట్ ట్రైన్ కల సాకారం

- ప్రధాని మోదీ
- చర్లపల్లి రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవం
- కేంద్రం సహకరిస్తే ట్రిలియన్ ఎకానమీ
- ప్రధాని మోడీకి సిఎం రేవంత్ వినత

2 లో



## రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇదిరమ్మ ఇళ్లు

- సంక్రాంతికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం
- వరంగల్‌లో ఎలక్ట్రిక్ల బస్సులకు మంత్రుల ప్రారంభం
- ఓరుగల్లును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్న మంత్రి పొంగులేటి



వరంగల్,ప్రజాక్షేత్రం:

రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇదిరమ్మ ఇళ్లు కట్టిస్తాం అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. అన్ని మండలాల్లో మోడల్ ఇందిరమ్మ గృహాలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తాం. సంక్రాంతికి ఇందిరమ్మ ఇళ్లు మిగతా 2లో...

## ఈపీఎఫ్ఓ పెన్షన్‌ను కనీసం రూ.5 వేలు చేయాలి

- ఆదాయ పరిమితిని రూ.10 లక్షలు పెంచాలి
- నిర్మలా సీతారమన్‌కు ట్రేడ్ యూనియన్ల వినతి




న్యూఢిల్లీ,జనవరి6(ప్రజాక్షేత్రం:

ఈపీఎఫ్ఓ పెన్షన్‌ను కనీసం రూ.5 వేలు చేయాలని ట్రేడ్ యూనియన్లు డిమాం డ్ చేశాయి. సత్వరమే 8వ పే కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరాయి . ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని రూ.10 లక్షలు చేయాలని కేంద్రా న్ని ట్రేడ్ యూనియన్లు కోరాయి.2025-26 బడ్జెట్‌లో సూపర్ రిచ్‌పై ట్యాక్సులు వేయాలన్నాయి. ఈ మేరకు సోమవారం కేంద్ర ఆర్థిక మంత్రి మిగతా 2లో...

# అందుబాటులోకి ఆరాంఘర్- జూ పార్క్ ఫ్లై ఓవర్

హైదరాబాద్,జనవరి6(ప్రజాక్షేత్రం:

ఆరాంఘర్- జూ పార్క్ ఫ్లై ఓవర్ అందుబాటులోకి వచ్చింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. రూ.799 కోట్ల జీహెచ్ఎంసీ నిధులతో ఆరంఘూర్ చౌరస్తా నుంచి జూపార్క్ వరకూ 6 లైన్ల ఫ్లై ఓవర్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించింది. 4.08 కిలోమీటర్ల పొడువు, 23 మీటర్ల వెడల్పుతో అధికారులు దీన్ని నిర్మించారు. నగరంలో పీవీ ఎక్స్‌ప్రెస్ వే తర్వాత ఇదే రెండో అతి పెద్ద ఫ్లై ఓవర్.సోమవారం మధ్యాహ్నం సీఎం రేవంత్ రెడ్డి.. మంత్రులు, అధికారులతో కలిసి దీన్ని ఘనంగా ప్రారంభించారు. అనంతరం దీనికి దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరు పెడుతున్నట్లు సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ ఫ్లై ఓవర్ ప్రారంభం కావడంతో నగరంలో ట్రాఫిక్ కష్టాల నుంచి ప్రజలకు ఉపశమనం లభించనుంది. ఆరంఘూర్ ఫ్లై ఓవర్ అందుబాటులోకి వస్తే బెంగళూరు హైవే నుంచి హైదరాబాద్ నగరంలోకి ట్రాఫిక్ అంతరాయం లేకుండా తేలికగా ప్రవేశించవచ్చు. అలాగే ఎంజీబీఎస్ బహదూర్ పుర నుంచి ఎయిర్‌పోర్ట్, బెంగళూరు హైవేకు సులువుగా వెళ్లొచ్చు. తాడ్ బన్ జంక్షన్, దానమ్మ హాట్స్, శాస్త్రీపురం, హాసన్ నగర్, శివరాంపల్లి జంక్షన్ల వద్ద ట్రాఫిక్ చిక్కులు లేకుండా దీనిపైనుంచి నగర వాసులు సులభంగా ప్రయాణించవచ్చు. ఎస్ఆర్డీపీ కింద నిర్మిస్తున్న 42 ప్రాజెక్టుల్లో ఇప్పటివరకూ 36 ఫ్లై ఓవర్లు, అండర్ పాసులు అందుబాటులోకి వచ్చాయి. కాగా, 37వ ప్రాజెక్టుగా ఆరంఘూర్-జూ పార్క్ ఫ్లై ఓవర్ తాజాగా అందుబాటులోకి వచ్చింది. ఈ సందర్భంగా ఓల్డ్ సిటీ చాలా అందమైన నగరమని.. ఇక్కడ ఉండే ప్రజలంతా ప్రేమానురాగాలతో ఉంటారని ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ తెలిపారు.. ఈ కార్యక్రమంలో అక్బరుద్దీన్ పాల్గొని ప్రసంగించారు. 'ఓల్డ్ సిటీలో ఇంత పెద్ద ఫ్లై ఓవర్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. రూ.301 కోట్లతో సివరేజ్ పనులు ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు. వర్షం నీరు, మురుగు నీరు కలవకుండా వేర్వేరు లైన్ ఏర్పాటు చేయడం సంతోషం. మురుగు నీరును కూడా బాగు చేయడానికి ట్రీట్‌మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నారని.. దీంతో మూసీలో మురుగు లేకుండా చేయడానికి అవకాశం కలుగుతుంది.'అని వివరించారు. గత ప్రభుత్వం ఓల్డ్ సిటీని ఇస్తాంబుల్, సింగపూర్ చేస్తామని అన్నారని.. కానీ చార్మినార్ పాదచారుల ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. ఓల్డ్ సిటీకి ప్రతి రోజు వేల సంఖ్యలో టూరిస్టులు వస్తారని.. ఓల్డ్ సిటీని మరింత డెవలప్ చేస్తే టూరిజం మరింత పెరిగే అవకాశం ఉందని సూచించారు. ప్రభుత్వం తీసుకొస్తామన్న టూరిజం పాలసీలో మక్కా మసీదుతో పాటు ఇతర మసీదులను కూడా చేర్చితే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. ఓల్డ్ సిటీలో కూడా హైరేంజ్ అపార్ట్‌మెంట్ కల్చర్ వస్తుందన్నారు. కొత్తగా నిర్మించనున్న ఉస్మానియా ఆస్పత్రిపై ప్రభుత్వం దృష్టిసారించి త్వరగా పూర్తి చేయాలని కోరారు. సిటీలో ఉన్న స్టేడియాలను పొలిటికల్ పార్టీ మీటింగ్స్ ఇవ్వకుండా స్పోర్ట్స్‌ను పెంచే విధంగా ఉండాలన్నారు. ఓల్డ్ సిటీ నుంచి ఒలంపిక్స్‌లో మెడల్స్ తీసుకువచ్చే ఫుడ్ బాల్ ప్లేయర్స్ ఉన్నారని.. వారికి ప్రభుత్వం సహకారం అందించాలని కోరారు. ఓల్డ్ సిటీలో హిందూ- ముస్లిం అనే తేడా లేకుండా కలిసిమెలిసి ఉంటారన్నారు. ఓల్డ్ సిటీకి మెట్రో రైలు తీసుకొస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి అక్బరుద్దీన్ ధన్యవాదాలు తెలిపారు.

## మోడీతో కొట్లాడాల్సి వస్తే కొట్లాడతా..

ప్రధాని మోడీతో కొట్లాడి హైదరాబాద్ ఓల్డ్ సిటీకి మెట్రో రైలును తీసుకొచ్చినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇది ఓల్డ్ సిటీ కాదని ఒరిజనల్ సిటీ అన్నారు. అవసరమైతే అభివృద్ధి కోసం ఎంపి అసదుద్దీన్ ఓవైసీతో కూడా కలుస్తానని అన్నారు. ఆరాంఘర్-జూపార్క్ ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. దీనికి దివంగత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు పెట్టినట్టు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడారు. మోడీతో కొట్లాడాల్సి వస్తే కొట్లాడతా.. అసదుద్దీన్‌తో కలవాల్సి వస్తే కలుస్తామని తెలిపారు. అభివృద్ధి కోసం మోడీని అనేక విసయాలు కోరామని అన్నారు. తాను ఎంపిగా ఉన్నప్పుడే చర్లపల్లి విస్తరణకు పట్టుబట్టానని అన్నారు. ఓల్డ్ సిటీకి మెట్రో ఇవ్వాలని ప్రధానిని కోరామని అన్నారు. అభివృద్ధి కోసం ఎవరితోనైనా పోరాడుతామని అన్నారు. అప్పట్లో దివంగత మాజీ ముఖ్యమంత్రి



వైఎస్ హయాంలో హైదరాబాద్‌లో పీవీ ఎక్స్‌ప్రెస్ అతిపెద్ద ఫ్లై ఓవర్ నిర్మించారని.. ఇప్పుడు అదే తరహాలో తెలంగాణ ఏర్పడ్డాక రెండో అతి పెద్ద ఫ్లై ఓవర్ నిర్మించుకున్నట్లు వెల్లడించారు. మనకు మనమే సాటి అని చెప్పుకోవడానికి ఇదొక్కటి చాలు అనితెలిపారు. 'హైదరాబాద్ నగర అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం. మెట్రో రైలు, రోడ్ల విస్తరణ, శాంతి భద్రతల పరిరక్షణ, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం ప్రాధాన్యతగా పెట్టుకున్నాం. ఫ్లై ఓవర్ ప్రారంభంతో పాటు సీవరేజ్ పనులు ప్రారంభించాం. మూసీ నదిని పునరుజీవింపజేయాల్సిన అవసరం ఉంది. హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకురావాల్సిన అవసరం ఉంది. నిజాం కాలంలో కాలంలో నిర్మించిన ఉస్మాన్, హిమాయత్ సాగర్‌లను నిర్మించి తాగునీటి సమస్యలు లేకుండా చేశారు. హైదరాబాద్ లేక్ సిటీగా ఉండేది. నిజాం చేసిన అభివృద్ధిని కాపాడుకుంటే ప్రపంచంలో హైదరాబాద్ బెస్ట్ నగరంగా ఉండేది. చిన్న వర్షం వచ్చినా ట్రాఫిక్, వరదలు వచ్చే పరిస్థితి ఏర్పడింది. అక్బరుద్దీన్ చిన్నప్పటి స్నేహితుడు. హైదరాబాద్ డెవలప్‌మెంట్ కోసం ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీలు కలిసి పని చేస్తాయి. చర్లపల్లి టెర్మినల్ స్టేషన్ ప్రారంభ సమయంలో మోడీతో మాట్లాడాను. హైదరాబాద్ మెట్రో విస్తరణ కోసం సహకరించాలని కోరాం. ప్రధాని, మేము వేర్వేరు పార్టీల్లో ఉన్న కూడా నగర అభివృద్ధి కోసం, పనుల కోసం మాట్లాడాను. రీజినల్ రింగ్ రోడ్ ఏర్పడితే మరింత డెవలప్ అవుతుంది. రీజినల్ రింగ్ రోడ్‌కు కలిపి రీజినల్ రింగ్ రైల్ కూడా కావాలని ప్రధాని కోరాను.' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. 'మీర్ ఆలం చెరువుపై కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తాం. ఓల్డ్ సిటి అభివృద్ధికి అక్బరుద్దీన్ అడిగిన పనులన్నింటికీ డబ్బులు మంజూరు చేసే బాధ్యత నాది. ఓల్డ్ సిటీలో గల్లీ గల్లీ నాకు తెలుసు. ఉస్మానియా హాస్పిటల్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేస్తాం. గత ప్రభుత్వం శంషాబాద్‌కు మెట్రో రైలును గచ్చిబౌలి నుంచి తీసుకువెళ్లాలని ప్రతిపాదించింది.. కానీ మేము ఓల్డ్ సిటీ నుంచి మెట్రో శంషాబాద్‌కు తీసుకెళ్తున్నాం.' అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీదర్ బాబు తదితరులు పాల్గొన్నారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో ఐటీ టవర్స్ నిర్మిస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ అనగానే అందరికి ముందుగా ఓల్డ్ సిటీ గుర్తుకు వస్తుందని.. ఆ తరువాతే సైబరాబాద్ ఇతర ప్రాంతాలు గుర్తుకు వస్తాయన్నారు. మేము నిర్మించిన ఫ్లై ఓవర్ రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నాడని కొందరు బీఆర్ఎస్ వాళ్లు అంటున్నారు.. కానీ మేము వచ్చిన తరువాతే సరైన సమయానికి నిధులు విడుదల చేసి పనులు పూర్తి చేశామని కౌంటర్ ఇచ్చారు. ఓల్డ్ సిటీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.

# త్వరలో బుల్లెట్ ట్రైన్ కల సాకారం

హైదరాబాద్,ప్రజాక్షేత్రం:

భారత్‌లో త్వరలోనే బుల్లెట్ ట్రైన్ కల సాకారం కానుంది అని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. రైల్వేలో మౌలిక సదుపాయాల కల్పన అత్యాధునికంగా, శరవేగంగా జరుగుతోందని తెలిపారు. ఆధునిక హంగులతో నిర్మితమైన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, సోమన్న, కిషన్ రెడ్డి, బండి సంజయ్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టును రూ. 428 కోట్లతో చేపట్టారు. 19 ట్రాక్‌లు, ఐదు లిఫ్టులు, ఐదు ఎస్కలేటర్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌తో సౌకర్యవంతమైన ప్రయాణం సాధ్యమవుతుంది. కనెక్టివిటీకి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం. వికసిత్ భారత్ సంకల్పంతో ముందుకు వెళ్తున్నాం. మెట్రో నెట్ వర్క్ 1000 కి.మీ. పైగా పరిధి విస్తరించింది. రైల్వే ఆధునీకరణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. జమ్మూకశ్మీర్, ఒడిశా, తెలంగాణలో కొత్తగా కనెక్టివిటీకి ఏర్పాట్లు జరిగాయి. దేశ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచేలా కృషి చేస్తున్నాం. ఒక్కో అడుగు వేసుకుంటూ దేశంలో కొత్త పుంతలు తొక్కిస్తున్నాం. నాలుగు విభాగాల్లో రైల్వేలను అభివృద్ధి చేస్తున్నాం. మారుమూల ప్రాంతాల అభివృద్ధే మా లక్ష్యం. రైల్వేలో మౌలిక సదుపాయాల కల్పన అత్యాధునికంగా, శరవేగంగా జరుగుతోంది. వందే భారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లను ప్రవేశపెట్టాం. వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో స్లీపర్ వంటి సౌకర్యాలు కల్పించాం. హైస్పీడ్ రైళ్ల కోసం డిమాండ్ పెరుగుతోంది. త్వరలోనే భారత్‌లో బుల్లెట్ ట్రైన్ కల సాకారం అవుతుంది. కోట్లాది మంది ప్రజలను వందే భారత్ రైళ్లు గమ్య స్థానాలకు చేర్చుతున్నాయి. గడిచిన పదేండ్లలో 30 వేల కిలోమీటర్ల రైల్వే లైన్లను నిర్మించాం. భారత రైల్వేలకు బెంచ్ మార్క్ క్రియేట్ చేస్తున్నాం. దశాబ్ద కాలంలో రైల్వే కొత్తరూపం సంతరించుకుంది. రైల్వే ఆధునికీకరణ దేశం ముఖచిత్రాన్నే మారుస్తోంది అని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం సహకరిస్తే తెలంగాణ ట్రిలియన్ ఎకానమీ సాధిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం చర్లపల్లి టెర్మినల్‌ను ప్రదాన మంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వర్చువల్ గా పాల్గొన్నా సిఎం రేవంత్.. ప్రధాని మోడీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్.. డ్రైపోర్టు ఇవ్వాలని ప్రధానిని కోరుతున్నాని అన్నారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి, మెట్రో రైలు విస్తరణకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. చర్లపల్లి టెర్మినల్ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రైల్వే టెర్మినల్ పూర్తి చేసినందుకు ప్రధానికి తెలంగాణ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. బందర్ పోర్ట్‌కు రైల్వే లైన్‌కు అనుమతి ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. తెలంగాణలో డ్రైపోర్ట్ ఏర్పాటు ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

తెలంగాణ ఫార్మా ఇండస్ట్రీకి కేరాఫ్ అడ్రస్‌గా ఉందన్నారు. ఎలక్ట్రిక్ వేహికిల్ తయారీకి అనుమతి ఇవ్వాలని కోరారు. రీజనల్ రింగ్ రోడ్డు 374 కిలోమీటర్ల నిర్మాణం జరుగుతోందని.. రీజనల్ రైల్ అవసరం కూడా ఉందన్నారు. రైల్ రింగ్‌కు అనుమతి ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. వికారాబాద్ నుంచి కొడంగల్ మీదుగా కర్ణాటకకు రైల్వే లైన్ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని కోరారు. ప్రధాని కోరుకుంటున్న 5 ట్రిలియన్ ఎకానమీ సకారం కావాలంటే అన్ని రాష్ట్రాల అభివృద్ధి జరగాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కూడా ఇందులో భాగస్వామ్యం కావాలని కోర ుకుంటుందన్నారు. డ్రైపోర్ట్ ఏర్పాటు చేస్తే రాష్ట్రాభివృద్ధికి కూడా ఉపయోగకరంగా ఉంటుందని వెల్లడించారు. 1 ట్రిలియన్ ఎకానమి కాంట్రిబ్యూట్ చేసేందుకు తమకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలకు అనుమతి ఇవ్వాలని ప్రధాన మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. కాగా.. సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ రైల్వే స్టేషన్‌లపై ఒత్తిడి తగ్గించి, నగరంలో ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు నాల్గో టెర్మినల్‌గా చర్లపల్లి రూపుదిద్దుకున్న విషయం తెలిసిందే. ఆరున్నరేళ్ల కాల వ్యవధిలో దాదాపు రూ.428 కోట్లతో నిర్మితమైన ఈ టెర్మినల్ అందుబాటులోకి వస్తే శివారు ప్రాంతాలకు చెందిన ప్రయాణికులకు మరింత మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుంది. అలాగే జనవరి 7 నుంచి సికింద్రాబాద్- సిర్పూర్ కాగజ్‌నగర్- సికింద్రాబాద్ (12757-12758), గుంటూరు- సికింద్రాబాద్- గుంటూర్ ఎక్స్‌ప్రెస్ (17201-17202), సికింద్రాబాద్- సిర్పూర్ కాగజ్‌నగర్- సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్(17233-17234) రైళ్లకు చర్లపల్లిలో అదనపు స్టాపేజ్ ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు. హైదరాబాద్ స్టేషన్ నుంచి చెన్నై సెంట్రల్ వెళ్లి వచ్చే రైళ్లు (12603-12604) మార్చి 7 నుంచి,. గోరఖ్‌పూర్- సికింద్రాబాద్ వెళ్లి వచ్చే రైళ్లు (12589-12590) మార్చి 12 నుంచి చర్లపల్లి టెర్మినల్ నుంచే రాకపోకలు సాగిస్తాయని అధికారులు చెప్పారు.

# చైనా విజృంభణతో భారత్ అప్రమత్తం

మెదటిపేజీ తరువాయి

భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా హెచ్ఎంపీవీ ఇప్పటికే వ్యాప్తిలో ఉందని తెలిపింది. మిగతా శ్వాసకోశ వైరస్‌ల మాదిరిగానే ఉంటుందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొంది. అయితే కోవిడ్ ప్రోటోకాల్‌ను పాటిస్తేమంచిదని సూచించింది. దేశంలో ఇన్‌ఫ్లుయెంజా మాదిరి వ్యాధులు లేదా తీవ్ర శ్వాసకోశ వ్యాధులు అసాధారణ రీతిలో ఏమీ లేవని కేంద్ర ఆరోగ్యశాఖ స్పష్టం చేసింది. 'ఇతర శ్వాసకోశ వైరస్‌ల మాదిరిగానే హెచ్ఎంపీవీ ఉంటుంది. సాధారణ జలుబు, ఫ్లూ మాదిరి లక్షణాలు కనిపిస్తాయి. చిన్నారుల్లో, వృద్ధుల్లో ఈ ఇన్‌ఫెక్షన్ ఎక్కువగా కనిపిస్తుంది' అని కేంద్ర ఆరోగ్యసేవల డైరెక్టర్ జనరల్ డాక్టర్ అతుల్ గోయల్ పేర్కొన్నారు. సీజనల్ శ్వాసకోశ సంబంధింత కేసులను ఎదుర్కొనేందుకు అవసరమైన వైద్య సామగ్రి, పడకలు, ఇతర వసతులతో భారత్ లోని ఆసుపత్రులు సంసిద్ధంగా ఉన్నాయన్నారు. శీతాకాలంలో అవసరమైన జాగ్రత్తలు వహించడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మరోవైపు జన్యు పరివర్తన జరిగిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొనడం మినహాయించి హెచ్ఎంపీవీ వైరస్ గురించి పెద్దగా భయపడాల్సిన అవసరం లేదని ఐసీఎంఆర్ మాజీ శాస్త్రవేత్త డాక్టర్ రామన్ గంగాఖేడ్కర్ ఓ మీడియా సంస్థతో చెప్పారు. ప్రస్తుత రకం వైరస్‌తో ఎటువంటి ఆందోళన అవసరం లేదన్నారు. హ్యూమన్ మెటానిమోవైరస్ అనేది ఇదివరకే తెలిసిన వైరస్. ప్రపంచవ్యాప్తంగా పిల్లల్లో సంభవించే శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లలో 12శాతం వరకు ఇదే కారణమవుతోందని అంచనా. రెస్పిరేటరీ సిన్సిటియల్ వైరస్ ని పోలి ఉండే ఈ వైరస్.. ఇతర శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ల మాదిరిగానే కనిపిస్తుంది. తక్కువ రోగనిరోధక శక్తి కలిగిన వాళ్లలోనే ఎక్కువ ప్రభావం చూపిస్తుంది. కొన్ని సందర్భాల్లో మాత్రమే ఆసుపత్రిలో చికిత్స అవసరం అవుతుంది. సాధారణంగా 11ఏళ్ల చిన్నారుల్లోనే ఎక్కువగా కనిపిస్తుంది. తొలిసారిగా దీనిని 2001లో నెదర్లాండ్స్‌లో 28 మంది చిన్నారుల్లో గుర్తించారు. ఈ క్రమంలో దేశంలో అత్యున్నత మెడికల్ బాడీ అయిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ బాంబు పేల్చింది. హ్యూమన్ మెటాప్‌న్యూమోవైరస్ ఇప్పటికే భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా 'సర్క్యులేషన్'లో ఉందని హెచ్చరించింది. అయితే శ్వాసకోశ వ్యాధుల పెరుగుదలను ఎదుర్కొనేందుకు భారత్ సన్నద్ధంగా ఉందని తెలిపింది. దేశంలో మూడు హెచ్ఎంపీవీ కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో ఐసీఎంఆర్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. కాగా, భారత్‌తో సహా అనేక దేశాల్లో హెచ్ఎంపీవీతో సంబంధం ఉన్న శ్వాసకోశ వ్యాధుల కేసులు నమోదైనట్లు ఐసీఎంఆర్ తెలిపింది. ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ (ఐడీఎస్పీ) నెట్‌వర్క్, ఐసీఎంఆర్ డేటా ప్రకారం ఇన్‌ఫ్లూఎంజా లేదా తీవ్రమైన శ్వాసకోశ అనారోగ్యంలో అసాధారణ కేసుల పెరుగుదల పరిస్థితి దేశంలో లేదని పేర్కొంది. ఈ వైరస్ వ్యాప్తి పరిస్థితిని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించింది. అలాగే హెచ్ఎంపీవీ వ్యాప్తి ట్రెండ్‌ను ఈ ఏడాది అంతా ఐసీఎంఆర్ ట్రాక్ చేస్తుందని వివరించింది. హెచ్ఎంపీవీ వైరస్ కలకలం సృష్టిస్తున్న నేపథ్యంలో హైదరాబాద్ పరిధిలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రజలకు కీలక విజ్ఞప్తి చేసింది. 'నమస్కారం ముద్దు, హ్యాండ్‌షేక్ వద్దు' అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించింది. షేక్ హ్యాండ్స్ కారణంగా వైరస్ ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందే అవకాశం ఉందని తెలిపింది. సీజనల్ వ్యాధులు తరుచుగా పిల్లలు, వృద్ధుల్లో అధికంగా వచ్చే అవకాశం ఉందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రభు కుమార్ తెలిపారు. హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తి చెందితే శ్వాస సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. కాబట్టి వీలైనంత వరకు ఈ వైరస్ నివారణకు తగు చర్యలు తీసుకోవాలన్నారు.

వైరస్ సోకిన వారికి షేక్‌హ్యాండ్ ఇచ్చినా, తాకినా వైరస్ సోకవచ్చు. దగ్గు, తుమ్ముల నుంచి వచ్చే తుప్పిర్లు ద్వారా కూడా వైరస్ వ్యాపిస్తుందని తెలిపారు. ఈ వైరస్ వ్యాప్తి నేపథ్యంలో చల్లని గాలులకు దూరంగా ఉండడంతో పాటు దూర ప్రయాణాలను వాయిదా వేసుకుంటే మంచిదని చెప్పారు. ప్రతి ఒక్కరూ విధిగా మాస్కు ధరించాలి. తరుచుగా సబ్బు లేదా శానిటైజర్‌తో చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. జన సమూహాలకు దూరంగా ఉండాలి.. భౌతిక దూరం తప్పనిసరిగా పాటించాలి. రోగ నిరోధక శక్తిని పెంపొందించే ఆహారం తీసుకోవాలి. వీలైనంత వరకు ఇంట్లో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. జలువు, దగ్గు విపరీతంగా ఉంటే.. తప్పనిసరిగా డాక్టర్‌ను సంప్రదించాలని సూచించారు.

## ఈపీఎఫ్ఓ పెన్షన్‌ను కనీసం రూ.5 వేలు చేయాలి

మెదటిపేజీ తరువాయి

నిర్మలా సీతారామన్‌తో జరిగిన బడ్జెట్ సన్నాహక సమావేశంలో పాల్గొన్న ట్రేడ్ యూనియన్ ప్రతినిధులు.. పలు డిమాండ్లను కేంద్రం ముందుంచారు. గిగ్ వర్కర్లకు సామాజిక భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశాయి. ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరాయి. సమావేశం అనంతరం యూనియన్ ప్రతినిధులు ఇదే విషయమై మీడియాతో మాట్లాడారు. ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ ఆపాలని కేంద్రాన్ని కోరినట్లు టీయూసీసీ జాతీయ కార్యదర్శి ఎస్‌పీ తివారీ అన్నారు. ఈసారి బ్జడెట్‌లో సూపర్ రిచ్‌పై 2 శాతం అదనంగా ట్యాక్స్ వేసి.. అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమానికి ఆ మొత్తాన్ని వినియోగించాలని కోరారు. వ్యవసాయ కార్మికులకు సైతం సామాజిక భద్రత కల్పించాలని, వారికీ కనీస వేతనాలు కల్పించాలన్నారు. ఈపీఎస్ - 95 పెన్షన్ కింద ప్రస్తుతం చెల్లిస్తున్న కనీస పెన్షన్ రూ.1000 నుంచి రూ.5 వేలకు పెంచాలని భారతీయ మజ్దూర్ సంఘ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ (నార్త్ జోన్) పవన్ కుమార్ కోరారు. దాన్ని వీడీఏకు అనుసంధానం చేయాలని కోరారు. రూ.10 లక్షలకు వరకు ఆదాయపు పన్నును మినహాయించడంతో పాటు పెన్షన్ మొత్తంపై పూర్తిగా ఆదాయపు పన్ను తొలగించాలని కోరారు. ఏడో వేతన కమిషన్ ఏర్పాటు చేసి పదేళ్లు (2014లో) దాటిపోయిందని, 8వ వేతన కమిషన్‌ను సత్వరమే ఏర్పాటు చేయాలని సీఐటీయూ జాతీయ కార్యదర్శి స్వదేశ్ దేవ్ రాయ్ పేర్కొన్నారు. 1980ల్లో కేంద్ర ప్రభుత్వ రంగ ఉద్యోగుల సంఖ్య 21 లక్షలుగా ఉండగా.. 2023-24 నాటికి అది 8 లక్షలకు చేరడంపై ఆందోళన వ్యక్తంచేశారు.

## రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇదిరమ్మ ఇళ్లు

మెదటిపేజీ తరువాయి

శాంక్షన్ చేస్తాం అన్నారు. ప్రజల వద్దకే ప్రభుత్వాన్ని పంపించాం. 80 లక్షల మంది ఇందిరమ్మ గృహాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వాటిని స్క్రూటినీ చేసి పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా లబ్దిదారులకు అందిస్తాం అని అన్నారు. దరఖాస్తు చేసుకోని వారు భయపడాల్సిన పనిలేదు. ఇందిరమ్మ గృహాలు అనేది నిరంతర పక్రియ, అర్హులకు తప్పకుండా ఇస్తాం. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లను పూర్తి చేసి అందిస్తాం అని అన్నారు. ఇకపోతే ఓరుగల్లును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నగరంలో భద్రకాళి ట్యాంక్ బండ్, టెక్స్ టైల్ పార్క్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించినట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి వెల్లడించారు. వరంగల్ రీజియన్‌కు తెలంగాణ ఆర్టీసీ కేటాయించిన 112 ఎలక్ట్రిక్ బస్సుల్లో సోమవారం 50 బస్సులను మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ప్రారంభించారు. హనుమకొండ బాలసముద్రం హయగ్రీవాచారి గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి బస్సులను ప్రారంభించారు. మరో 25 బస్సులను సంక్రాంతి లోపు, మిగతా వాటిని ఆ తర్వాత ప్రారంభిస్తామని పొంగులేటి తెలిపారు. అనంతరం హనుమకొండ కలెక్టరేట్‌లో అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ముగ్గురు మంత్రులూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. 'పర్యావరణానికి హాని కలగకుండా తెలంగాణ ఆర్టీసీని బలోపేతం చేస్తున్నాం అని అన్నారు. అందుకే ఎలక్ట్రికల్ బస్సులను అందుబాటులోకి తెస్తున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్‌కు ఏ టెక్నాలజీ వచ్చినా వెంటనే దాన్ని వరంగల్‌కూ తెస్తాం. ఉమ్మడి ఏపీలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. 4.5 లక్షల గృహాలను ఇప్పుడు మొదటి విడతలో ఇస్తాం అన్నారు. రైతు భరోసాపై వేలాది మంది రైతుల అభిప్రాయాలను సేకరించిన తర్వాతే నిర్ణయం తీసుకున్నట్లు మంత్రిపొంగులేటి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఎకరానికి రూ.12 వేలు చొప్పున రైతు భరోసా కింద ఇవ్వాలని నిర్ణయించాం. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇస్తాం. జనవరి 26 నుంచి రైతు భరోసా, రేషన్ కార్డులు అందిస్తాం. భూమిలేని అర్హులైన పేదలకు ఏటా రూ.12వేలు ఇస్తాం. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఒకవేళ 200 ఎకరాలు సాగు చేస్తే ఆయనకూ రైతు భరోసా ఇస్తాం. 25 లక్షల మంది అన్నదాతలకు రూ.2 లక్షల రుణమాఫీ చేశాం అన్నారు. సన్న వడ్లు పండించిన రైతన్నలకు రూ.500 బోనస్ ఇచ్చాం. గత ప్రభుత్వం పదేళ్లలో మర్చిపోయిన రేషన్ కార్డులను మేము ఇవ్వబోతున్నాం. ప్రజలు ఇందిరమ్మ రాజ్యంలో ఏం కోరుకున్నారో అవన్నీ నెరవేరుతాయి. పేదోడి సొమ్ము విదేశాలకు పంపించిన అక్రమార్కుడిపై చట్టప్రకారం కేసులు పెడితే ప్రతిపక్షాలు రౌడీల్లా ప్రవర్తిస్తున్నాయి. ప్రతిపక్షాల చిల్లర మాటలకు మా అభివృద్ధి పనులే సమాధానం చెప్తాయని అన్నారు.

## పెరుగుతున్న హెచ్ఎంపీవీ కేసులు

మెదటిపేజీ తరువాయి

పరిస్థితి ప్రస్తుతం స్థిరంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. బాధి ֽత కుటుంబానికి రాజస్థాన్‌లోని దుంగా ర్పూర్‌గా తెలిసింది. తాజా కేసుతో భారత్‌లో మొత్తం హెచ్ఎమ్‌పీవీ కేసుల సంఖ్య మూడు కు చేరింది. అంత కుముందు బెంగళూరులోని బాప్టిస్ట్ ఆసుపత్రిలో 3, 8 నెలల చిన్నారులకు వైరస్ సోకినట్లు తేలిన విషయం తెలిసిందే. మూడు కేసుల్లో వైరస్ సోకిన పిల్లల కుటుంబ సభ్యులకు అంతర్జాతీయ ప్రయాణాలు చేసిన హిస్టరీ లేదు. అయినప్పటికీ వైరస్ బారినపడటం ఆందోళన కలిగిస్తోంది.

## ఈ నెల 9న విచారణకు హాజరుకావాలి

మెదటిపేజీ తరువాయి

వ్యవహారంలో కేటీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష పూరితంగా అక్రమకేసు బనాయించిన విషయం తెలిసిందే. విచారణ నిమిత్తం రావాలంటూ ఏసీబీ అధికారులు కేటీఆర్‌కు నోటీలు జారీచేశారు. ఇందులో భాగంగా న్యాయవాదులతో కలిసి ఏసీబీ కార్యాలయానికి చేరుకున్నారు. అంతకుముందు నందినగర్‌లోని తన నివాసంలో న్యాయవాదులతో చర్చించారు. అనంతరం వారితో కలిసి ఏసీబీ ఆఫీస్‌కు బయల్దేరారు. అయితే ఏసీబీ కార్యాలయం వద్ద కేటీఆర్ కారును పోలీసులు అడ్డుకున్నారు. లీగల్ టీమ్‌కు అనుమతి లేదంటూ నిలిపివేశారు. వారిని దించిన తర్వాతే ఆఫీస్‌లోకి రావాలన్నారు. అయితే లీగల్ టీమ్ ఉంటే అభ్యంతరం ఏంటంటూ ప్రశ్నించారు. న్యాయవాదుల సమక్షంలోనే విచారణ జరగాలన్నారు. పోలీసులపై నమ్మకం లేదు కాబట్టే లాయర్లతో వచ్చానన్నారు. లీగల్ టీమ్‌తో రావద్దని నోటీసుల్లో ఉందా, ఉంటే చూపించాలని పోలీసు అధికారులను ప్రశ్నించారు.

## టిఆర్ఎస్ తుమ్మల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో రాస్తారోకో



**వలిగొండ జనవరి 6( ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో రాస్తారోకో ధర్నా నిర్వహించారు మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పై అన్ని అబద్ధాలే చెబుతుందని గ్రామంలో కాంగ్రెస్ నేతలను నిలదీయాలని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిర్ణయం మేరకు ధర్నా నిర్వహించారు రైతులకు రైతు భరోసా 15000 ఇస్తామని గెలిచిన తర్వాత మాట తప్పి ఇప్పుడు 12000 రూపాయలు రైతు భరోసా అనడం చాలా విడ్డూరంగా ఉన్నదని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వంగాల వెంకన్న గౌడ్ మొగిళ్ళశ్రీనివాస్ గౌడ్ మండల నాయకులు డేగల పాండు మద్దెల మంజుల మమత నరేందర్ రెడ్డి కొమురెల్లి సంజీవరెడ్డి సురకంటి వెంకట్ రెడ్డి పట్టణ అధ్యక్షులు అప్రోచ్ కొమురెల్లి బాలకృష్ణారెడ్డి రమేష్ లింగస్వామి గంగాధరి ఆశయ రామచందర్ టిఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టేకుల సోమారంలో సంక్రాంతి సంబరాలు పోస్టర్ ఆవిష్కరణ



**వలిగొండ జనవరి 6 (ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని టేకుల సోమవారం గ్రామంలో సంక్రాంతి సంబరాలు వాల్ పోస్టర్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు చేగురి మల్లేశం మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలతో పాటు గ్రామస్థాయి క్రీడలు ప్రోత్సహించి వారిలో నైపుణ్యాన్ని వెలుగు తీయడమే మా లక్ష్యం అన్నారు ఈ మేరకు చేకూరి మల్లేష్ అన్న యువసేన ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు స్వీకారం చుట్టామన్నారు

## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఆర్టీవో మానస



**వనపర్తి జనవరి 06(ప్రజాక్షేత్రం):**

ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, సహా ప్రజలందరూ రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఆర్టీవో మానస లు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జాతీయ రోడ్డు భద్రత మసొత్సవాల సందర్భంగా అధికారుల చేత రోడ్డు భద్రత ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి నెలను జాతీయ రోడ్డు భద్రత మాసంగా ప్రకటించిన నేపథ్యంలో, ప్రతిరోజు రోడ్డు భద్రతపై విభిన్న అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించడమే కాకుండా ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని చెప్పారు. మనిషి జీవితం అనేది చాలా విలువైనదని హెల్మెట్ ధరించడం ద్వారా జీవితాన్ని కాపాడుకోవచ్చని చెప్పారు.

**జనవరి 8వ తేదీన బైక్ ర్యాలీ**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా అందరికీ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు జనవరి 8వ తేదీన ఐడిఓసి నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ ర్యాలీలో, అధికారులు, యువత, ప్రజలు హెల్మెట్ ధరించి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిజ్ఞ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మరక్షణ కోసం తైక్వాండో దోహదపడుతుంది

- ఎస్ఐ శోభన్ బాబులి
- మెడల్స్ సాధించిన తైక్వాండో విద్యార్థులను అభినందించిన ఎస్ఐ శోభన్ బాబు
- తైక్వాండో విజేతలకు ఘన సన్మానం
- తైక్వాండో పోటీలలో గాంధీజీ విద్యార్థుల ప్రభంజనం

**నాంపల్లి జనవరి 06(ప్రజాక్షేత్రం)**



తైక్వాండో నేర్చుకోవడం వలన విద్యార్థులకు ఆత్మరక్షణ పెరగడంతో పాటు, శారీరక దృఢత్వానికి దోహదప డుతుందని నాంపల్లి ఎస్సై శోభన్ బాబు అన్నారు. ఈ నెల 5వ తేదీ ఆదివారం నాడు ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలు భువనగిరి నందు జరిగినవి. ఇట్టి పోటీలలో నాంపల్లి మండల కేంద్రంకు చెందిన గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు పాల్గొని, ఉత్తమ ప్రతిభ కనబరిచి, పథకా లను సాధించారు. పథకాలు సాధించిన విద్యార్థుల్లో కె. విగ్నేష్ ఐదవ తరగతి బంగారు పతకం, కె వర్షిత ఆరో తరగతి, ఎం. అర్జున్ మూడవ తరగతి, ఎం.ఓలీవ్ శ్రేష్ట ఆరవ తరగతి, ఎస్కే. ఆఫ్రిద్ 5వ తరగతి సిల్వర్ మెడల్స్ ను, వి. సాత్విక ఆరో తరగతి, ఎం మణికంఠ 5వ తరగతి, జి. ప్రణవ్ ఆరో తరగతి, ఎస్కే. అజ్మల్ ఆరోతరగతి, పి.అకిర నందన్ ఆరో తరగతి, ఎస్. వర్షిత ఆరో తరగతి, వి. శ్రీమాన్ 4వ తరగతి, కె.యాదగిరి మూడో తరగతి, జె. సుశాంత్ మూడో తరగతి విద్యార్థులు వున్నారు. పథకాలను సాధించిన విద్యార్థులకు సోమవారం నాడు నాంపల్లి ఎస్సై శోభన్ బాబు మెడల్స్ ను, సర్టిఫికెట్స్ లను అందించి, శాలువాలతో ఘనం గా సన్మానించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులు జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని పథకాలను సాధించి నాంపల్లికి, చదువుకున్న పాఠశాలకు, కన్న తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆశించారు. ముఖ్యంగా ఆడపిల్లలు ఆత్మ రక్షణ కోసం తైక్వాండో నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్లు సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపల్స్ వెంకటేశ్వర్లు, రామేశ్వరి, ట్రైనర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల అరెస్ట్

- నాలుగు లక్షల విలువగల మొబైల్స్, బైక్స్ స్వాధీనం
- విలేకరుల సమావేశంలో వెల్లడించిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి జనవరి 06(ప్రజాక్షేత్రం):**



ఈజీ మనీ కి అలవాటు పడిన ఏడుగురు సైబర్ నేరగాళ్లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో సైబర్ క్రైమ్ టీం, డిసిఆర్బికి చెందిన పోలీసు అధికారులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వనపర్తి పట్టణానికి చెందిన తొగుట రాజు అనే వ్యక్తికి సైబర్ నేరగాళ్లు డిసెంబర్ 17న ఫోన్ చేసి ధని యాప్ ద్వారా మీకు లోన్ మంజూరు అయ్యిందని నమ్మించి 15,710 ప్రాసెసింగ్ ఫీజు కింద డబ్బులు ట్రాన్స్ఫర్ చేయించుకున్నారు. ఆ తర్వాత నేరగాళ్ల నుంచి మోసపోయినట్లు గుర్తించిన తొగుట రాజు అదే నెల 21న వనపర్తి పట్టణ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. సైబర్ నేరగాళ్ల నుండి మోసపోయిన ఉదంతాన్ని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ దృష్టికి వెళ్లడంతో ఆయన వెంటనే తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ షికా గోయల్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ నేపథ్యంలోనే గోపాల్పేట మండలం మున్నూరు గ్రామానికి చెందిన సోడే కృష్ణకుమార్, కొత్త ఆంజనేయులు, జనంపల్లి నితీష్ కుమార్ రెడ్డి, సోడే భాను,వనపర్తి గాంధీనగర్ కు చెందిన ఆగు పోగు మహేష్, పానగల్ మండలం మల్లాయి పల్లి గ్రామానికి చెందిన దోశల నవీన్ కుమార్ రెడ్డి, గద్వాల పట్టణానికి చెందిన మోరెడ్డి ఉదయ్ కుమార్ రెడ్డిలు సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు గుర్తించి సోమవారం అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. కాగా నిందితులు అందించిన సమాచారం మేరకు కోల్ కతా, ఢిల్లీ, పాట్నాలలో ఉంటూ అంకిత్, రాహుల్, పంకజ్ అనే పేరు మోసిన సైబర్ నేరగాళ్ల సూచనల మేరకు సైబర్ నేరాలకు పాల్పడి విలాసవంతమైన జీవితం గడిపారని ఆయన వెల్లడించారు. రెండు తెలుగు రాష్ట్రాలలో సుమారు పదివేల నుంచి 15 వేల మందికి ఫోన్ చేసి మోసగించాలని పన్నాగం పన్నినప్పటికీ కేవలం 1000 మందికి ఫోన్ చేసి యాప్ ద్వారా రెండు కోట్లు దోచినట్లు విచారణలో తెలిపారని చెప్పారు. ఇప్పటికీ రెండు కోట్ల దాకా దోచినప్పటికీ సాంకేతిక పరిజ్ఞాన వినియోగానికి అధిక ఖర్చులు అవుతాయని రాహుల్ పంకజ్ అంకిత్ లు నేరస్థుల నుండి ఒక కోటి 50 లక్షలు తీసుకొని కేవలం వారికి 50 లక్షలు ఇచ్చినట్లు వారు వెల్లడించారని తెలిపారు. కేసును చేదించడంలో ప్రతిభ కనబరిచిన సైబర్ క్రైమ్ డిఎస్పి రత్నం డిసిఆర్బి ఎస్ఐ రవి ప్రకాష్ సైబర్ క్రైమ్ కానిస్టేబుల్ నగేష్ సత్యం విజయ్ లను జిల్లా ఎస్పీ గిరిధర్ అభినందించి క్యాష్ రివార్డులను అందజేశారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పి వీరారెడ్డి డిఎస్పి వెంకటేశ్వరరావు సైబర్ క్రైమ్ డిఎస్పి రత్నం డిసిఆర్బి డిఎస్పి ఉమామహేశ్వర రావు స్పెషల్ బ్రాంచ్ సిఐ నరేష్ వనపర్తి సిఐ కృష్ణ పట్టణ ఎస్ఐ హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రి భాయ్ పూలే 194వ జయంతి జాతీయ పురస్కార అవార్డు అందుకున్నరు

- ఎమ్మార్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమ్మడి నల్గొండ జిల్లా కో-ఆర్డినేటర్
- బోడ సునీల్ మాదిగ
- కళానాట్య వేదిక తాగరాయగానసభ ఏ.సి ఆడిటోరియం...
- హెూప్ స్వచ్ఛంద సేవాసమితి మరియు సింధు ఆర్ట్ అకాడమీ


**నల్గొండ జనవరి 06(ప్రజాక్షేత్రం):**



భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా రచియితగా సంఘసంస్కర్తగా సమాజ అభ్యున్నత కోసం సమసమాజ స్థాపన కోసం ఆమె చేసిన పోరాటం చరిత్రత్మాకం...సావిత్రిభాయి పూలే ఆశయ స్వప్నాల్ని నెరవేరుస్తాం భారత రాజ్యాంగంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ప్రాథమిక హక్కుగా పొందిపరిచిన విద్యను అందరికి అందేలా కృషి చేస్తాం... ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరైన కేంద్ర మాజీ మంత్రి వర్యులు సముద్రాల వేణుగోపాల్ చారి, సినీ నిర్మాత రామకృష్ణ గౌడ్, కేంద్ర సాహిత్య అకాడమీ సలహా మండలి సభ్యులు %డ% తెలంగాణ రాష్ట్ర రచయితల సంఘం అధ్యక్షులు గౌ.శ్రీ డా. నాగేశ్వరం గారు సినిమా యాక్టర్ చింతకుంట్ల మాణిక్ రావు ఇంటర్నేషనల్ మోడల్ సృజన మరియు ఇతర పెద్దలు పాల్గొని నన్ను సన్మానించి అవార్డుని అందించారు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన దైద వెంకన్న అనిత గార్లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను

## నాలేశ్వర్ ఉన్నత పాఠశాల క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సొసైటి చైర్మన్ మగ్గరి హన్మండ్లు

**నిజామాబాద్ జనవరి 06(ప్రజాక్షేత్రం):**



నవిపేట్ మండలం నాళేశ్వర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల యొక్క క్యాలేండర్ ను సోమవారం పాఠశాలలో ఆవిష్కరణ చేయ దం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మగ్గరి హన్మండ్లు మాట్లా డుతు ప్రైవైట్ పాఠశాలకు దీటుగా నాళేశ్వర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దుతున్న ప్రదానోపాద్యయుడు శ్రీపాద్ కు ప్రత్యేక అబినందనలు తెలుపుతూ, పిల్లలకు విద్యలోనే కాకుండా, క్రిడా రంగంలో కుడా జిల్లా స్థాయి తీసుకురావడంలో గాని, ఎంత గానో కృషి చేస్తున్నా ఉపాధ్యాయ బృందానికి కుడా ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలకు ఎల్లవేళల మా సహయ సహకారలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల హెచ్ఎం శ్రీపాద్,పాఠశాల చైర్మన్ లక్ష్మి సొసైటి చైర్మన్ మగ్గరి హన్మండ్లు, మాజి సర్పంచ్ ద్యాగ సరిన్, గ్రామాబివృద్ధి కమిటి సభ్యులు లక్ష్మణ్, రాజేందర్, రాజు, ఆక్లేష్, యువజన నాయకులు చిన్నదొడ్డి ప్రవిణ్, శేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెండింగ్ ఉన్న స్కాలర్ షిప్‌లను వెంటనే విడుదల చేయాలి



**నిజామాబాద్ జనవరి:06(ప్రజాక్షేత్రం):**

పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలంటూ డిమాండ్ చేస్తూ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జనవరి 8న ఇంద్రపార్క్ వద్ద నిర్వహించే బిసి విద్యార్థుల సమర శంఖారావం కరపత్రాలు బిసి విద్యార్థి సంఘం నిజామాబాదు జిల్లా జనరల్ సెక్రెటరీ ద్యాగ శేఖర్ పటేల్ ఆర్మూర్ "సివిఆర్" జూనియర్ కాలేజ్ లో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ద్యాగ శేఖర్ మాట్లాడుతూ తక్షణమే గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న సుమారుగా 4.500 కోట్ల ఫీజు రియాబర్స్మెంట్ స్కాలర్ షిప్ లను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థులకు ఏ విధంగా అయితే స్కాలర్ షిప్ వస్తుందో అదేవిధంగా బీసీ విద్యార్థిలకు కూడా ర్యాంకు తో సంబంధం లేకుండా పూర్తి ఫీజులను రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. బీసీ గురుకులాలకు సంక్షేమ వసతి గృహాలలో సొంత భవనాలు నిర్మించి మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు.బీసీలకు ప్రవేట్ యూనివర్సిటీలలో రిజర్వేషన్ అమలు చేయాలని అన్నారు పూలే ఓవర్సీస్ స్కాలర్షిప్ మంజూరు సంఖ్యను పెంచాలన్నారు హైదరాబాదులో 10 ఎకరాలలో పూలే నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి బీసీ విద్యార్థి నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి బీసీ విద్యార్థుల సమర శంకరాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ "సివిఆర్" జూనియర్ కాలేజ్ కరెస్పాండంట్ కొట్టూరి గిరిరాజ్, నరేష్, సాయితేజ, మనోహర్, మహేష్, రుచిత్,కార్తీక్, నితిన్, భార్గవ్, భారత్, రిషిత, వరుణ్, సందేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాక్షేత్రం దినపత్రిక ఎఫెక్ట్


- ఫారెస్ట్ అధికారుల అనుబదిలేకుండానే చెట్లను నరికివేత
- 20వేల జరిమాన వేసిన ఆగని దళారులు
- సార్లతో మాట్లాడం మీకు చెప్పలేదా అంటున్న దళారరు

**కొండాపూర్ జనవరి 06(ప్రజాక్షేత్రం):**

అనుమతులు లేకుండానే చెట్లను నరికి వేస్తున్నారు అనే కథనం డిసెంబర్ 4, 6 తేదీలో ప్రజాక్షేత్రం దినపత్రిక లో ప్రచురించిన కథనంపై సంగారెడ్డి ఫారెస్ట్ అధికారులు సంఘటన స్థలాన్ని చేరుకొని అనుమతు లేకుండా చెట్లను నరుకుతున్న వారిపై 20 వేల రూపాయలు జరిమాన విధించి ఇకపై అనుమతులు లేకుండా చెట్ల నరికినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

**మమ్మల్ని ఎవరేం చేయలేరు మేము సార్లతో మాట్లాడుకున్నాం**

మండల పరిధిలోని మనసాన్పల్లి గ్రామ 150 సర్వే నెంబర్లు ప్రభుత్వ భూములో ముబారక్పూర్ గ్రామానికి వెళుతుండగా సోమవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో వేప చెట్లను నరుకుతున్న విషయం గ్రామస్తుల ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి వదకు చేరుకొని అక్కడ అనుమతి లేకుండా చెట్లను నరుకుతున్న వారిని అడగగా మేము సార్లతో మాట్లాడుకున్నాము ఆ విషయం మీకు చెప్పలేదా మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి మేము సార్ వాళ్లకు కలుస్తాం. అని అన్నారు.




**ఫారెస్ట్ అధికారి వివరణ**

పత్రికలో వచ్చిన సమాచారం మేరకు దర్యాప్ చేసి 20 వేల రూపాయలు జరిమానా విధించాము. ఇకపై సంగారెడ్డి జిల్లాలో ఎక్కడ కూడా మాకు అనుమతి లేదు చెట్లు నరకము అని తెలిపారు అన్నారు. నిర్లక్ష్యం వహించి తిరిగి నరికిన వారిపై మంగళవారం విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామన్నరు.



ఫారెస్ట్ అధికారులు నిర్లక్ష్యం ఎందు...

- అనుమతి లేకుండా 50 ఎకరాల్లో చెట్లను నరికితే వారిపై చర్యలేవి?
- గ్రామస్తులు ఫిర్యాదు చేసిన నిర్లక్ష్యం ఎందుకు?

**కొండాపూర్,డిసెంబర్ 29 (ప్రజాక్షేత్రం):**

అటవీశాఖ అధికారులు అడవిని రక్షించాల్సిన వారు దాదాపు 50 ఎ... మండల పరిధిలోని కొండాపూర్ మండల పరిధిలోని మన్సాన్పల్లి గ్రా... 150,222 సర్వే నెంబర్ లలో ఎలాంటి ఫారెస్ట్ అధికారుల అను... లేకుండా చెట్లను నరుకుతున్నారని గ్రామస్తుల ఫిర్యాదు మేరకు ... మంత్రంగా ఫారెస్ట్ కానిస్టేబుల్ ఓ రోజు పంపించి మరో రోజు ... చేసి తన చెల్లి తీసుకుంటామన్న ఫారెస్ట్ జిల్లా అధికారులు వారిపై ... చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా ఉండడంపై పలు అనుమానాలు ... యి. ఫారెస్ట్ అధికారికి వివరణ అడగగా 11వేల రూపాయలు జరి... వేసామని ఫోన్లో చెప్పడమే కానీ దానికి సంబంధించిన జరిమానా... పత్రికా విలేకరులకు పంపించడం లేదు. ఇకనైనా అధికారులు ... విడిచి అనుమతి లేకుండా చెట్లను నరికిన వారిపై తగు చట్టపరమైన ... తీసుకొని వృక్షాలను కాపాడని గ్రామస్తులు కోరుతున్నారు.

## ప్రజాక్షేత్రం దినపత్రిక ఎఫెక్ట్

# రైతు భరోసా కింద ప్రతి రైతుకు సంవత్సరానికి రూ.12వేలు అందిస్తాం

- ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమి లేని రైతుకు సం.నికి 12 వేలు.
- పేదలందరికీ రేషన్ కార్డులు జారీ చేయబోతున్నాం.
- ఏక కాలంలో 20వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది.. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి.



**పెద్దేముల్ జనవరి 6(ప్రజాక్షేత్రం):**

ఈనెల 26 నుంచి రైతు భరోసా పథకం కింద ప్రతి రైతుకు సంవత్సరానికి రూ.12వేలు అందిస్తామని తాండూర్ శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి వెల్లడించారు. సోమవారం పెద్దేముల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఏవైతే హామీలు ఇచ్చామో, ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీని నెరవేరుస్తామని స్పష్టం చేశారు. ఇదివరకే రైతు రుణమాఫీ, ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ, 500 కే గ్యాస్ సిలిండర్, వంటి పథకాలను అమలు చేశామని ఆయన అన్నారు. ఇంకా మిగిలిన పథకాలు.. రేషన్ కార్డులు, రైతు భరోసా, భూమిలేని పేద వాళ్లకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద సంవత్సరానికి రూ. 12 వేలు, ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లను జనవరి 26వ తారీకు నుంచి అమలు చేస్తామని అభివర్ణించారు.కాగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాలా తీసేయలా చేసిందని ఆక్షేపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా, ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని ఆయన తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉపాధ్యాయుల బదిలీ ప్రక్రియలో ఉపాధ్యాయులకు తీవ్ర అన్యాయం జరిగిందని విమర్శించాడు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వ ఆయంలో బదిలీ ప్రక్రియను ఎలాంటి అవకతోవకలు లేకుండా, పారదర్శకంగా నిర్వహించామని వెల్లడించారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని.. మాటల ప్రభుత్వం కాదని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి ధారాసింగ్, టిపిసిసి రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ రియాజ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు శోభ రాణి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్లారెడ్డి, ఏంఎంసి చైర్మన్ బాల్ రెడ్డి, డాక్టర్ సంపత్ కుమార్, ఉత్తమ్ చంద్, మండల అధ్యక్షుడు గోపాల్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్ గుప్తా, గ్రామ కమిటీ అధ్యక్షుడు డివై నరసింహులు, ఆనందచారి, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపిన దేవరకొండ శాసన సభ్యులు శ్రీ నేనావత్ బాలు నాయక్



**దేవరకొండ జనవరి 06(ప్రజాక్షేత్రం)**

డిండి ఎత్తిపోతల పథకానికి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన ఏదుల రిజర్వాయి నుంచి నీటిని తీసుకోవడానికి మంత్రి వర్గం ఆమోదించిన సందర్భంగా నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారిని హైద్రాబాద్ జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో నల్గొండ ఎంపీ శ్రీ కుందూరు రఘువీర్ రెడ్డి గారితో మర్యాదపూర్వకంగా కలిసి కృత్ఙతలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వారితో పాటు చందంపేట మాజీ ఎంపిపి గోవింద్ పాల్గొన్నారు.

## మహిళను కించపరచిన నవపేట్ ఎస్సై అరుణ్ కుమార్‌ని విధుల నుంచి తొలగించాలి




- న్యాయం కోసం పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన మహిళ పట్ల దుర్భాషలాడిన నవాబ్ పేట్ ఎస్ఐ నీ సస్పెండ్ చేయాలి

**నవాబ్ పేట్, జనవరి 06(ప్రజాక్షేత్రం):**

నవాబ్ పేట్ మండల్ మాదారం గ్రామానికి చెందిన ఒక మహిళ భూమిని అదే గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు తమకు అమ్మలంటూ ఒత్తిడి చేస్త బెదిరిస్తూ ఇబ్బంది పెడుతున్నారు. ఆమె కొనుక్కున్న భూమిలో బోర్ ఉండడం చేత దానికి కూడా అదనంగా డబ్బులు కట్టించి ఒప్పంద కాగితాలు రాసుకోవడం జరిగింది. అయినా కానీ భూమి మీకు అమ్మ లేదు అంటూ ఆమెను ఆ మహిళ యొక్క తల్లిని పొలంలో పనులు చేస్తుండగా కొట్టిన సందర్భంలో పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వగా కంప్లైంట్ పైన చర్య తీసుకోకుండా ఆ మహిళతో నీకు కబ్జా ఎవడు ఇచ్చిండు వాని తీసుకురా లేకుంటే నీ అంత చూస్తాను అని బెదిరించి పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పుకోవడం జరిగింది. ఇట్టి విషయం పై ఎస్సై తన బాధ వినట్లేదని సీఐ నీ కలిసి చెప్పడం జరిగింది. సిఐ వద్ద పిలిచి మాట్లాడుతున్న మహిళను పై అధికారుల దగ్గరికి పోయేటంత బలుపు ఉందా మీకు ఏమను కుంటున్నారు అని తిట్టడం జరిగింది.

న్యాయం కోసం వెళ్లిన మహిళకు చేసేది ఏం లేదు నీ దిక్కున చోట చెప్పుకపో ఎక్కువ కథలు పడితే కేసు పెట్టి లోపల వేస్తా ఏమనుకుంటున్నావో అని బెదిరిస్తూ రియల్ వ్యాపారులకు పొలిటికల్ పలుకుబడి ఉన్న వ్యక్తులకు మద్దతునిస్తూ మహిళను కించపరిచేలా మాట్లాడుతూ అసభ్యకరంగా దుర్భాషలాడుతూ మాట్లాడిన ఎస్సై పైన చర్య తీసుకోవాలని ఎస్.పికి ఫిర్యాదు చేయడం జరిగింది. ఏఐకేఎం ఎస్ నాయకులు రాములు , పిడిఎస్యు నాయకులు శ్రీకాంత్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు స్నేహాన్ని చిగురింపజేస్తాయి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ రావుల గిరిధర్
- జిల్లా పోలీసు మైదానంలో ' జన మైత్రి' క్రీడలు ప్రారంభం



**వనపర్తి జనవరి 06(ప్రజాక్షేత్రం):**

క్రీడలు స్నేహాన్ని మరింత చిగురింపజేస్తాయని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ రావుల గిరిధర్ లు అన్నారు.సోమవారం జిల్లా పోలీసు కార్యాలయం మైదానంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పోలీసుశాఖ ఆధ్వర్యంలో " జన మైత్రి" పేరుతో క్రీడా పోటీలను నిర్వహించారు. క్రీడల ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, ఎస్పి రావుల గిరిధర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్ లు హాజరయ్యారు. అనంతరం శాంతికి శుభ సూచకంగా పావురాలను, బెలూన్లను గాలిలోకి వదిలిన తర్వాత టాస్ వేసి క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభించి, కాసేపు క్రికెట్ బాటింగ్, వాలీబాల్ ఆడారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆదర్శ సురభి మాట్లాడుతూ పోలీసులకు ప్రజలకు మధ్యలో స్నేహపూర్వక వాతావరణం ఏర్పరిచేందుకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. క్రీడలు కేవలం శారీరక ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా మానసిక ఆరోగ్యాన్ని కూడా కాపాడతాయని చెప్పారు. సెలవులు వచ్చినప్పుడు యువత ఇతర పోకడలకు పోకుండా క్రీడలను ఆడాలన్నారు. డయాబెటిస్, రక్తపోటు వంటి వ్యాధులను చేరకుండా ఉంచేందుకు క్రీడలు ఉపయోగపడతాయని చెప్పారు. ప్రజలు ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాలుపంచుకోవాలని, ఎస్పీ కార్యాలయ మైదానంలో నిర్వహిస్తున్న టోర్నమెంట్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఎస్పీ గిరిధర్ మాట్లాడుతూ పోలీసులంటే ప్రజలు భయం వీడాలని, సాధారణ ప్రజల పట్ల పోలీసులు స్నేహపూర్వకంగా వ్యవహరిస్తారని చెప్పారు. ప్రజలు ఎలాంటి భయం లేకుండా పోలీసులను సంప్రదించవచ్చని, ప్రజల్లో భయం పోగొట్టేందుకే ఇటువంటి క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. అంతేకాకుండా నేరాల కట్టడిలో ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఏ ఆర్ అదనపు ఎస్పీ వీరా రెడ్డి, డిఎస్పీ లు వెంకటేశ్వరా రావ్, ఉమా మహేశ్వర రావ్, జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, పోలీసులు, క్రీడాకారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ళ కేంద్రంలో చేవేళ్ళ దుకాణ సముదాయము మరియు గోదాముల దుకాణాలను ప్రారంభం

- తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్
- మంత్రి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సహకార మరియు జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- తెలంగాణ చీఫ్ మహేందర్ రెడ్డి మరియు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల జనవరి 06(ప్రజాక్షేత్రం):**

చేవెళ్ల మండలంలోని గ్రామ కంట దుకాణాలు ప్రారంభించిన చేవెళ్ల శాసనసభ్యులు కాలె యాదయ్య ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ, ఈ దుకాణాలను రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంచి నాణ్యమైన గోధుమలను అందిస్తమని తెలియజేశారు. రాష్ట్రంలో సంక్రాంతి పండుగ తర్వాత రైతు భరోసా ఇస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చెప్పారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పట్లొల్ల క్రిష్ణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, ప్రజాప్రతినిదులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## గాంధీ పార్క్ అభివృద్ధి పనులను పరిశీలించారు

- మున్సిపల్ చైర్మన్ శ్రీ వేన్ రెడ్డి రాజు




**చౌటుప్పల్ జనవరి06(ప్రజాక్షేత్రం).**

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని చిన్నకొండూరు రోడ్ లో ఉన్నటువంటి గాంధీ పార్కునీ సుందరీకరణగా తీర్చిదిద్దడానికి గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చర్యలు చేపట్టింది మున్సిపల్ చైర్మన్ శ్రీ వెన్ రెడ్డి రాజు. గాంధీ పార్క్ ని సందర్శించారు గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు చేపడుతున్న చర్యలను పరిశీలించారు. మంచి ఆహ్లాద కరమైనటువంటి వాతావరణాన్ని తలపించే విధంగా సాయంత్రం వేళల్లో పట్టణ ప్రజలు సేద తీరేందుకు అనుగుణంగా పచ్చని పైరు మొక్కలను పెంచడం, పార్కుని సుందరీ కరణగా తీర్చేదిద్దేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు.ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ మండల అధ్యక్షురాలు శ్రీమతి వెన్ రెడ్డి సంధ్య, తాడూరి పరమేష్,గాంధీ విగ్రహాల కన్వీనర్ ప్రభాకర్ రావు, ట్రినిటీ స్కూల్ డైరెక్టర్ కృష్ణారావు,యానాల ప్రభాకర్ రెడ్డి, శ్రీమతి ఉజ్జిని మంజుల తదితరులు పాల్గొన్నారు

# సర్కారు డాక్టర్ల నిర్లక్ష్యంతో పసికందు మృతి..

## - కుటుంబ సభ్యుల ఆందోళన..

- వికారాబాద్ సర్కారు దావకానలో చిన్న పసికాడును కాపాడలేని వైద్యులు ఎందుకు?
- డాక్టర్ అశోక్‌కి నిధుల నుంచి తొలగించాలి
- శిశువు చనిపోయిన తర్వాత వైద్యం చేస్తున్నానని నాటకం
- డిఎంహెచ్వో ఈ ఘటనపై స్పందించాలని శిశువు మృతి తండ్రి బిక్షపతి కోరారు




**నవాబ్‌పేట్, జనవరి 06(ప్రజాక్షేత్రం):**

డాక్టర్ల నిర్లక్ష్యం వల్లే పుట్టిన నాలుగు రోజుల పసికందు మృతి చెందాడని ఆరోపిస్తూ కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. ఈ సంఘటనకు నవపేట్ మండలం మాదిరెడ్డిపల్లి గ్రామం బిక్షపతి స్వప్న లకు పుట్టిన బాబు. బాబు పుట్టారని ఎంతో సంతోషంతో వాళ్లు వ్యక్తపరిచారు. నా సంతోషం లేకుండా చేసినటువంటి వికారాబాద్ జిల్లా వికారాబాద్ ప్రభుత్వ హాస్పిటల్లో డాక్టర్ అశోక్ వాళ్ళని మా బిడ్డ చనిపోయాడని వాళ్ళు దిక్కున మొర పెడుతున్నారు.

**అసలు బాబుకు ఏం జరిగింది**

బాబు పుట్టి నాలుగు రోజులు అయింది. సడన్గా నిన్న రాత్రి అనగా ఆదివారం సుమారు 12 గంటలకు బాబుకి ఎక్కిళ్లు రావడంతో బిక్షపతి స్వప్నా దీంతో వెంటనే గమనించిన బాలింత స్వప్న బిక్షపతి కుటుంబ సభ్యులు వికారాబాద్ లో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్ కి హాస్పిటల్?లోని చిన్న పిల్లల వార్డుకు తరలించారు. అక్కడ డాక్టర్లు ఉన్న పట్టించుకోకుండా ఎన్ని ఫోన్లు చేసినా తీయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వ హాస్పటల్ వికారాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ అశోక్ మృతికి కారణం అంటూ కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. ప్రభుత్వ హాస్పిటల్?లో విధులు నిర్వహిస్తున్న డాక్టర్లు సరైన సమయానికి లేకపోవడం, రాకపోవడం వల్లనే, విధులలో నిర్లక్ష్యం వల్ల పసికందు మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ హాస్పిటల్?లో ఆందోళనకు దిగారు. తండ్రి ఆవేదన అర్ధరాత్రి అయినా కుక్కను దింపించినట్టు తిప్పించారు ఆఖరికి వస్తే నా కుమారుడుని చంపేశారని బాధ వ్యక్తం చేశారు. వికారాబాద్ ప్రభుత్వ హాస్పిటల్లో ఈ విషయం చోటు చేసుకుంది కావున ఈ పరిస్థితిని పై అధికారులు గమనించి డిఎంహెచ్వో డాక్టర్ అశోక్ ఎదురునుంచి తొలగించాలని కుటుంబ సభ్యులు ప్రజాసంఘాలు ఆందోళనకు దిగారు. అగ్రహించిన బంధువులు , స్నేహితులు, కుటుంబ సభ్యులు సుమారు రెండు గంటల సేపు ప్రభుత్వ హాస్పిటల్ దగ్గర ఆందోళన నిర్వహించారు. మృతునికి కారణమైనటువంటి డాక్టర్ అశోక్ నిధుల నుంచి తొలగించాలని అక్కడ ఉన్న వైద్య సిబ్బంది పై వెంటనే చర్యలు తీసుకోవాలని మాకు న్యాయం జరిగేలా చేయాలని వాళ్లు కోరారు.

**తల్లిదండ్రులు బిక్షపతి స్వప్న ఆవేదన**

రెండు రోజుల క్రితం ఏరియా ఆసుపత్రిలో స్వప్న మగ బిడ్డకు జన్మనిచ్చింది. పూర్తి ఆరోగ్యంగా ఉన్న బిడ్డ ఎక్కువగా ఏడిచే దాన్ని ఎంత చెప్పినా సిబ్బంది రాకపోవడంతో నా బిడ్డ మృతి చెందాడని స్వప్న బిక్షపతి కుటుంబ సభ్యులు బోరున విలపించారు. మూడు హాస్పిటల్లో తిరిగాను అటువంటి స్పష్టత లేని వైద్యులు రెండు ఏం లాభం?.. ప్రభుత్వ హాస్పిటల్లో నన్ను ఎట్టుపడితే అట్టు తింటారు కానీ నా బిడ్డను బ్రతికించలేదు కేవలం ఇది డాక్టర్ అశోక్ నిర్లక్ష్యం వల్లనే. శిశువు చనిపోయిన తర్వాత డాక్టర్ అశోక్ వచ్చి నేను వైద్యం చేస్తున్నానని నటిస్తున్నాడు అని వాళ్ళు తెలిపారు. ఎన్ని ఫోన్ కాల్స్ చేసిన రెస్పాన్స్ అవ్వని డాక్టర్ వచ్చిన తర్వాత నా రూమ్ దగ్గరికి తీసుకురావచ్చు కదా అని ఆయన అన్నాడని వాళ్ళు తెలిపారు ఇది ఎంతవరకు కరెక్ట్ డాక్టర్ ప్రభుత్వ హాస్పిటల్లో డ్యూటీ చేయకుండా ఇంట్లో పడుకుంటే ఇలా? డాక్టర్ అశోక్ పై ముందు కూడా ఎన్నో దర్యాప్తులు ఉన్నాయని అక్కడున్న ప్రజలు తెలిపారు. డాక్టర్ నిర్లక్ష్యం ఆల్రెడీ నా బాబు చనిపోయాడని తగిన చర్య తీసుకోవాలని మా కుటుంబానికి న్యాయం కల్పించేలా మాకు అండగా నిలవాలని పోలీసులను ఆశ్రయించారు.అర్ధరాత్రి ఎక్కువగా ఏడవడంతో డాక్టర్ కి ఎంత చెప్పినా పట్టించుకోకపోవడంతో బాబు మృతి చెందాడు అని కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు ఈ ఘటనపై తప్పకుండా చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు.

# మాదిగ విద్యార్థులు వర్గీకరణ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలి...

- ఫిబ్రవరి 7న జరగబోవు లక్ష డప్పులు వెయ్యి గొంతులు ప్రదర్శన విజయవంతానికి మాదిగ విద్యార్థులు సిద్ధం కండి...
- ఎం ఎస్ ఎఫ్ తాండూర్ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ...
- ఎం ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ శివాజీ మాదిగ



**తాండూర్ జనవరి 06(ప్రజాక్షేత్రం):**

తాండూర్ పట్టణ కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ శివాజీ మాదిగ అధ్యక్షతన నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల కన్వీనర్లు మరియు మాదిగ విద్యార్థి నాయకుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కోడిగంటి మల్లికార్జున్ మాదిగ హాజరై మాట్లాడారు ఎస్సీ వర్గీకరణ జరిగితేనే మాదిగలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు వస్తాయని.. ఉమ్మడి రిజర్వేషన్ల వాళ్ళ మాదిగ మరియు 57 ఉప కులాలకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత చదువులకు, ఉద్యోగాలకు ఉపకులలాను దూరం చేశారని అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితం సుప్రీంకోర్టు కొట్టు రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ వర్గీకరణ పై వచ్చిన అనుకూల తీర్పు ఈ దేశంలో న్యాయాన్ని గెలిపించిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వర్గీకరణ పై వేసిన కమిషన్ తొందరగా నివేదికను ప్రభుత్వానికి అందజేయాలని అన్నారు. ఈ రాష్ట్రంలో ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ అమలు తరవాతే ఉద్యోగ నియామకాలు జరగాలని అన్నారు. వర్గీకరణ అమలు వేగవంతం చేయాలని కోరారు. మాదిగ విద్యార్థులు వర్గీకరణ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని జాతిని చైతన్యం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ఎం ఎస్ ఎఫ్ విద్యార్థి సమస్యలపై పోరాటం చేయాలని కోరారు అట్లాగే ఫిబ్రవరి 7న హైదారాబాద్ కేంద్రంగా నిర్వహించే లక్ష డప్పులు వెయ్యి గొంతులు ప్రదర్శనకై అధిక సంఖ్యలో మాదిగ విద్యార్థులు కదలాలని పేర్కొన్నారు... ఈ సమావేశంలో ఎం ఎస్ ఎఫ్ యాలల్ మండల కన్వీనర్ జాని మాదిగ, తాండూర్ మండల కన్వీనర్ బాల్ రాజు మాదిగ, పెద్దేముల్ మండల కన్వీనర్ అరవింద్ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

# మానవ శరీరంలో కన్ను ప్రధానమైంది

- ప్రతి ఒక్కరు కళ్ళను జాగ్రత్తగా చూసుకోవాలి..
- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి.





**పెద్దేముల్ జనవరి 6(ప్రజాక్షేత్రం):**

మానవ శరీరంలో కన్ను ప్రధానమైనదని తాండూర్ శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఎల్ఎన్ఆర్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. అనంతరం డాక్టర్లతో మాట్లాడి కంటి సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న పేషంట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. మానవ శరీర భాగాలలో ప్రధాన అవయవం కన్ను అని తెలిపారు. ఈ క్రమంలో పేదల కోసం మండల వ్యాప్తంగా ఇంత గొప్ప మెగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన ఎల్ఎన్ఆర్ వ్యవస్థాపకుడు లొంకా నరసింహులను అభినందించారు. ప్రతి ఒక్కరు కళ్ళను జాగ్రత్తగా చూసుకోవాలని, ఏ మారుపాటు వాయించిన తగిన మూల్యం చెల్లించుకుంటారని అన్నారు.ఈ క్రమంలో కంటి సమస్యలతో బాధపడుతున్న 100 మంది పేషంట్లను ఆపరేషన్ నిమిత్తం హైదరాబాద్ తీసుకెళ్లారు. కొద్దిపాటి సమస్యలతో ఉన్న 300 మంది పేసెంట్లకు అద్దలు ఇప్పిస్తామని భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రతినిధులు, ఎల్ఎన్ఆర్ యువసేన సభ్యులు మహేష్ కుమార్, రామకృష్ణ, కిరణ్, ప్రవీణ్, సంజు జాదవ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 7న వెయ్యి గొంతుల లక్ష డప్పుల ప్రదర్శనను విజయవంతం చేయండి

- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సుధాకర్ మాదిగ



**నవాబ్ పేట్ జనవరి 06(ప్రజాక్షేత్రం):**

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన తోనే మాదిగలు అన్ని రంగాల్లో ముందుకు వచ్చేలా ఉద్యమాన్ని చేస్తూ అన్ని వర్గాల లో చైతన్యాన్ని నింపిన ఏకైక నాయకుడు మంద కృష్ణ మాదిగ అని నవాబ్ పేట్ మండల అధ్యక్షులు సుధాకర్ అన్నారు. వర్గీకరణ సంబంధించిన కార్యాచరణ సత్వరమే ప్రభుత్వం చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ నేపథ్యం లో వర్గీకరణ అడ్డుకునే కుట్ర దారుల కుట్రను తిప్పి కొట్టడానికి ఫిబ్రవరి 7న హైదరాబాదులో నిర్వహించే లక్ష డప్పులు వేయి గొంతుకల మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని మండల ప్రజలకు పిలుపునిచ్చారు. అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ వర్గీకరణ పై అనుకూలమైన తీర్పును స్వాగతించి మొట్ట మొదటిసారి తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పై ఏకసభ్య కమిషన్ నియమించింది కావున కమిషన్ వెంటనే తమ నివేదికను ప్రభుత్వానికి అందజేసి ఎస్సి లోనే 59 ఉపకులాలకు జనాభా ప్రాతిపదికన సమన్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



**వలిగొండ జనవరి 6( ప్రజాక్షేత్రం)**

వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ కార్యాలయంలో సోమవారం నాడు మరో కిరణాలు 2025 క్యాలెండర్ స్థానిక తహసిల్దార్ పి శ్రీనివాస్ రెడ్డి ఎస్సై యుగంధర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి మొగిళ్ళ శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరించి వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలతో పాటు ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు కై తీసుకునే నియమ నిబంధనలు ఉత్తర్వులను చేరవేసేందుకు మరో కిరణాలు జర్నలిస్టులు నిత్యం వారిదిగా పనిచేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమములో ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షుడు మారగొని శ్రీనివాస్ గౌడ్ బీసీ సంఘం అధ్యక్షుడు సాయిని యాదగిరి ఈత పరాములు కల్లెం మారయ్య జోగు అంజయ్య పల్సం రాజు గౌడ్ మూతే మల్లేశం మోతే వెంకటేష్ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 36 జాతీయ రోడ్డు భద్రతా మాస ఉత్సవాలు: జనవరి 01 నుండి 31 వరకు



**పాల్వంచ,జనవరి 06(ప్రజాక్షేత్రం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రవాణా శాఖ వారి ఆధ్వర్యంలో పాల్వంచ బస్టాండ్ ఏరియా టాక్సీ ఓనర్స్ అసోసియేషన్ వారికి 36 జాతీయ రోడ్డు భద్రత జనవరి 01 నుండి 31 వరకు మాస ఉత్సవాల పై అవగాహన సదస్సు సోమవారం ఎం వి ఐ, భీమ్ సింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ బీమ్ సింగ్, ఏ ఎం వి ఐ, ఫరూక్ లు మాట్లాడుతూ.. 36 జాతీయ రోడ్డు భద్రత జనవరి 1 నుండి 31 వరకు మాస ఉత్సవాలు జరుగుతాయని రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించి వాహనాలు నడిపేటప్పుడు జరుగు ప్రమాదాలపై ఓనర్స్, డ్రైవర్లకు సూచనలు ఇచ్చారు. రోడ్డు భద్రతా కాదు ఒక నినాదం. రోడ్డు భద్రత ఒక జీవన విధానం అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు రైట్ ఆఫ్ అండ్ ది వే డ్రైవర్లు కు పలు జాగ్రత్తలు పాటించాలని, భద్రతా.. ప్రచారం... జాగ్రత్త...!!! ప్రమాదరహిత తెలంగాణగా నిర్మించాలని, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ సీట్ బెల్ట్ తప్పనిసరిగా అలాగే మద్యపానం తీసుకొని డ్రైవింగ్ చేయరాదని కోరారు. ఈ కార్యక్రమంలో ఓనర్స్ అండ్ అధ్యక్షుడు రషీద్, టాక్సీ ఓనర్స్, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగులకు అండగా ఉంటా

- ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి జనవరి 06(ప్రజాక్షేత్రం):**

వనపర్తి నియోజకవర్గంలో విధులు నిర్వహించే విద్యుత్ ఉద్యోగులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. సోమవారం 1104 యూనియన్‌కు చెందిన 2025 క్యాలెండర్ ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1104 యూనియన్ కార్మికుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉంద న్నారు. కార్యక్రమంలో 1104 యూనియన్ రీజినల్ అధ్యక్ష, కార్యదర్శు లు ఏ. వెంకటేశ్వర్లు, బాల ప్రతాప్ యూనియన్ సర్కిల్ ముఖ్య కార్యవర్గ సభ్యులు రవికుమార్ బాలరాజు నరసింహ అనంతరామ శర్మ ఎస్ కే పర్వీ న్ కుసుమ రాణి అంజి బుడ్డన్న తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ నిర్లక్ష్యంతో

# నాలుగురోజుల పసికందు మృతి

- విధులలో ఉండవలసిన డాక్టర్ ఎక్కడ...?
- పసి ప్రాణం బలిగొన్న పాపం ఎవరిది...?
- దేవుని తర్వాత నమ్మేది వైద్యుని
- ఆ వైద్యమే నిర్లక్ష్యమైతే...?




**వికారాబాద్ జనవరి 6 (ప్రజాక్షేత్రం):**

దేవుని తర్వాత అత్యంత ప్రాముఖ్యత ఇచ్చేది వైద్యునికి. దేవుని తర్వాత నమ్మేది వైద్యుని ఆ వైద్యుడు ఎలాంటి వైద్యము చేసిన, ఎటువంటి మాత్రలు ఇచ్చిన మాట కూడా మాట్లాడకుండా మాత్రలు వేసుకుంటారు. అంత ప్రాముఖ్యత ఉన్న వైద్య సేవలను కొందరు వైద్యులు నిర్లక్ష్య ధోరణితో వైద్య సేవకే మాయని మచ్చగా తీసుకొస్తున్నటువంటి సంఘటనలు జరుగుతూ ఉన్నాయి. ఇంత నిర్లక్ష్యం జరగటానికి ఉన్నత అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే అని కొందరు ఆరోపిస్తున్నారు. ప్రపంచాన్ని చూడవలసిన పసిపాప నిర్లక్ష్యముతో ప్రాణాలు కోల్పోయిన సంఘటన వికారాబాద్ జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుని నిర్లక్ష్యం వలన రెండు రోజుల క్రితం జన్మించిన పసికందు మరణించడం పూర్తిగా వైద్యుని నిర్లక్ష్యమే అని బాధితులు ఆరోపిస్తున్నారు. బాధితులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల పరిధిలోని మాది రెడ్డి పల్లి గ్రామానికి చెందిన స్వప్న భర్త బిక్షపతి ప్రసవము కోసం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి రావడం జరిగిందని తెలిపారు. స్వప్న ప్రసవం తర్వాత పుట్టిన పాప ఆరోగ్యంగా ఉందని ఎలాంటి అనారోగ్యాలు లేవని వైద్యులే నిర్ణయించి పసిపాపను తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని అన్నారు. పసిపాప జన్మించి రెండు రోజులు అవుతున్న తల్లిదండ్రులు బంధువులు మురిసే సమయంలోనే ఆ పసికందు ప్రాణం వైద్యులు నిర్లక్ష్యం వల్ల తీరని లోటు ఏర్పడిందని ఆరోపించారు. ఆదివారం రాత్రి ఉండవలసిన వైద్యులు ఆస్పత్రిలో ఉండకపోవటముతో ఈ ఘోరమైన సంఘటన జరిగిందన్నారు. ఆదివారం రాత్రి పసి పాపకు వెక్కిళ్లు లాగా వచ్చినప్పుడు వైద్యుని సంప్రదించడానికి ప్రయత్నం చేసిన వెక్కిళ్ళే కదా పోతాయిలే అని అక్కడున్న కొంతమంది చెప్పడంతో కొంతసేపటి వరకు ప్రయత్నం చేసిన ఎంతకు ఆగకపోవటముతో ఆస్పత్రిలోని నర్సులకు విషయము తెలపడం జరిగిందన్నారు. ఆదివారం రాత్రి డ్యూటీలో ఉన్న నర్సులు వారి శక్తి కొలది ప్రయత్నం చేయడం జరిగిందని తెలిపారు. సమస్య మితిమీరడముతో వైదిని కోసం ఎంత వెతికిన ఆస్పత్రిలో అందుబాటులో లేరని పేర్కొన్నారు.

**వైద్యుడు ఆసుపత్రిలోనే ఉంటే ఆస్పత్రి సిబ్బంది ఎందుకు అతని నిద్రలో నుంచి లేపలేరు ...?**

పసిపాప ప్రాణప్రయస్థితిలో ఉన్న అక్కడున్న స్టాప్ నర్సులు వాళ్ల శక్తి కొలది పాప ప్రాణం కాపాడేందుకు ప్రయత్నించిన వైద్యుని ఎందుకు పిలిపించలేకపోయారు ప్రశ్నార్థకంగా మారింది...? ఆదివారం రాత్రి చిన్నపిల్లల వైద్యుడు విధులలో ఉండవలసి ఉంటే అందుబాటులోకి ఎందుకు రాలేదని, ఒకవేళ అదే ఆసుపత్రిలో అతను సేద తీర్చుకొని ఉంటూ ఉంటే ఎందుకు ఆ వైద్యుని లేపలేరు...? నిజంగా ఆ వైద్యుడు ఆ సమయంలోఆస్పత్రిలోనే ఉన్నాడా...? లేక విధులలో లేకుండా తమ ఇంటికి వెళ్లి నిద్రించాడా...? అనే విషయం ప్రశ్నార్థకంగా మారింది. పసిపాప సుమారు నాలుగు గంటలు ప్రాణాపాయస్థితితో కొట్టుమిట్టాడుతుంటే జిల్లా కేంద్రంలోని ఆస్పత్రిలో వైద్యుని పాపకు వైద్యం అందించడం కోసం ఏ ఒక్కరు కూడా ఎందుకు ఇంటి నుంచి కానీ, ఆస్పత్రిలో ఉన్న రూమ్ లో నుంచి కానీ ఎందుకు తీసుకు రాలేకపోయారు ఆశ్చర్యానికి గురి చేస్తుందని ఆరోపించారు. ఈ పసిపాప ప్రాణం కేవలం వైద్యుని నిర్లక్ష్యం వల్లనే ప్రాణం పోయిందని బాధితులు ఆరోపించారు. దేవుని తర్వాత నమ్మేది ఒక వైద్యుని మాత్రమే అని ఆ వైద్యుడు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మనుషుల ప్రాణాలు పుట్టగొడుగుల రాలిపోతాయని పేర్కొన్నారు. ఈ పసిపాప ప్రాణం బలిగొన్న పాపం ముమ్మాటికి వైద్యునిదేనని తెలిపారు.

**రాత్రివేళ సమయాలలో వైద్యుల పై పర్యవేక్షణ లేకపోవడంతో**



**వైద్యుల ఇష్టానుసారమైన విధులు...?**

ప్రభుత్వ ఆసుపత్రిలో రాత్రివేళ ఉండవలసిన వైద్యులు డ్యూటీలో ఉన్నారా లేరా అని పర్యవేక్షించవలసిన సంబంధిత అధికారులు కూడా నిర్లక్ష్యంగా ఉండటం ఇందుకు నిదర్శనం అని ఆరోపించారు. రాత్రివేళ ఉండవలసిన వైద్యులు కూడా అందుబాటులో ఉన్నారా లేరా అని చూసుకోవలసిన సంబంధిత అధికారికి నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల విధులు నిర్వహించవలసిన వైద్యులు అతను ఇష్టానుసారంగా విధులు నిర్వహించడం జరుగుతుందని ఆరోపించారు. ప్రభుత్వ వైద్య సిబ్బంది విధులు వికారాబాద్ లో ఉండి వారి నివాస స్థలము హైదరాబాదులో ఉండటంవల్ల వారి ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. పర్యవేక్షించవలసిన అధికారి కూడా నిర్లక్ష్యంగా ఉండటంతో విధులు నిర్వహించవలసిన సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపించారు.

**జిల్లా కేంద్రంలోనే పసిపాప ప్రాణాలు పోవటం దురదృష్టకరం**

వికారాబాద్ జిల్లా కేంద్రంగా మారిన వైద్యానికి కావలసిన జిల్లా అధికారులు, టెక్నాలజీ పెరిగిన, కావలసిన సదుపాయాలు అందుబాటులో ఉన్న వైద్యుల నిర్లక్ష్యంతో పసిపాప ప్రాణం పోవడం చాలా దురదృష్టకరమని పలువురు ఆరోపించారు. జిల్లా యంత్రాంగమే వికారాబాద్ లో ఉన్న ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోవడం ఎంతవరకు సమంజసమో సంబంధిత అధికారులే ఆలోచించాలన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి పై సంబంధిత ఉన్నతాధికారులు పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఆరోపించారు. పసిపాప మరణించిన తర్వాత వైద్యుడు ఉటా ఉట్టిన వచ్చి సిపిఆర్ చేశాడని బాధితులు ఆరోపించారు. చనిపోక ముందు రావలసిన వైద్యుడు చనిపోయిన తర్వాత వచ్చి హడావిడి చేయడం సరైనది కాదని పేర్కొన్నారు. పాప తండ్రి అక్కడే ఉండటంతో ఈ సంఘటన బయటపడిందని ఆరోపించారు. పాప మరణించే విషయము వికారాబాద్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చూపించగా పాప చనిపోయి 30 నిమిషాలు అవుతుందని తెలపడం జరిగిందన్నారు. మరణముతో 4:00 పోరాడి ప్రాణం వదిలిన ఈ చిన్నారిపై కనికరం చూపని వైద్యుని నిర్లక్ష్యం వల్లనే అని ఆరోపించారు. వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది కూడా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని బాధితుని గ్రామస్తులు ఆరోపించారు. ఇలాంటి సంఘటన ఇంతకుముందు జరిగినప్పుడు ఈ వైద్యుడు ఇలాగే నిర్లక్ష్యం వహించారని ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం జరిపించాలని నిర్లక్ష్యం వహించిన వైద్యునికి సరైన శిక్ష విధించాలని పేర్కొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ రామచంద్రయ్య సమస్యపై స్పందిస్తూ పత్రిక సమూహంలో మాట్లాడారు. పసిపాప ప్రాణం పోవడం దురదృష్టకరమని ఎందుకు సంబంధించిన వైద్యుని పై చర్యలు తీసుకునేందుకు కమిటీని వేయడం జరిగిందని తెలిపారు. కమిటీని వేదిక వచ్చిన తర్వాత తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## జైరాం తండా గ్రామాన్ని పెద్దేముల్ మండలంలోనే కొనసాగించాలి

- ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న గ్రామ యువకులు



**పెద్దేముల్ జనవరి 6(ప్రజాక్షేత్రం):**

ఇటీవల తట్టేపల్లి గ్రామాన్ని సపరేట్ మండలంగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి శాసనసభలో ప్రస్తావించిన విషయం విధితమే. సోమవారం జయరాం తండా గ్రామానికి చెందిన పలువురు యువకులు, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని కలిసి.. తమ గ్రామాన్ని పెద్దేముల్ మండలంలోని కొనసాగించాలని, ఎట్టి పరిస్థితుల్లో మమ్మల్ని ఇతర మండలంలో విలీనం చేయొద్దని వినతిపత్రం అందజేశారు. భవిష్యత్తులో తట్టేపల్లిని మండలంగా ఏర్పాటు చేస్తే, తమ గ్రామాన్ని అందులో కలిపే యోచనలో ఉన్నట్లు తెలిసింది. కాబట్టి ఎట్టి పరిస్థితుల్లో మా గ్రామాన్ని పెద్దేముల్ మండలంలోనే కొనసాగించాలని వారి ఆలోచనలను ఎమ్మెల్యేతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మాన్య నాయక్,పూర్య నాయక్,జైపాల్, మెగా సింగ్, సురేష్,రామచందర్,రవి,సంతోష్మోహన్ ,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో తొర్రూరు ఇన్స్పెక్టర్




**హైదరాబాద్ జనవరి 06(ప్రజాక్షేత్రం):**

మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. జగదీశ్‌ను లంచం డిమాండ్ చేసినందుకు తెలంగాణ అవినీతి నిరోధక శాఖ అరెస్టు చేసింది. జగదీశ్‌పై నేరా రోపణ కేసు నమోదు చేసినట్లు ఏసీబీ ఒక ప్రకటనలో తెలిపింది. జనవరి 2వ తేదీన ఫిర్యాదుదారుని అధికారికంగా ఆదుకునేందుకు రూ.4 లక్షలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేశాడు. ప్రత్యేకంగా దంతాలపల్లి పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్‌ను ఒక కేసులో ఫిర్యాదుదారుని అరెస్టు చేయవద్దని, అతనికి 35(3) %దీహీూ% నోటీసు జారీ చేయాలని ఆదేశించాడు. తొలుత జగదీష్ లంచంలో భాగంగా రూ.2 లక్షలు తీసుకుని మిగిలిన మొత్తాన్ని డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. వరంగల్ జిల్లా ఏసీబీ ప్రత్యేక కోర్టులో జగదీష్‌ను హాజరుపరచగా, న్యాయస్థానం జ్యుడీషియల్ కస్టడీకి తరలించినట్లు అధికారులు తెలిపారు.

## జవాన్ల వాహనాన్ని పేల్చిన మావోయిస్టులు



**బీజాపూర్ జనవరి 06(ప్రజాక్షేత్రం):**

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో సోమవారం నక్సల్స్ వాహనాన్ని పేల్చివేసిన ఘటనలో జిల్లా రిజర్వ్ గార్డ్స్ కి చెందిన ఎనిమిది మంది జవాన్లు, ఓ సివిల్ డ్రైవర్ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. జవాన్ల వెళ్తున్న వాహనాన్ని మావోయిస్టులు ఐఈడీతో పేల్చారు. యాంటీ నక్సలైట్ ఆపరేషన్ అనంతరం భద్రతా సిబ్బంది తమ స్కార్పియో వాహనంలో తిరిగి వస్తుండగా కుట్రు పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబేలి గ్రామ సమీపంలో ఈ ఘటన జరిగిందని ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సుందర్‌రాజ్ తెలిపారు. గత రెండేళ్లలో భద్రతా సిబ్బందిపై నక్సలైట్లు జరిపిన అతిపెద్ద దాడి ఇదేనని ఓ అధికారి తెలిపారు. ఏప్రిల్ 26, 2023 న, పొరుగున ఉన్న దంతెవాడ జిల్లాలో భద్రతా సిబ్బందిని తీసుకువెళుతున్న కాన్వాయ్‌లో భాగమైన నక్సల్స్ వారి వాహనాన్ని పేల్చివేయడంతో పది మంది పోలీసు సిబ్బంది, ఒక పౌర డ్రైవర్ మరణించిన విషయం తెలిసిందే. పేలుడు ఘటనను సస్తర్ ఐజీ ధృవీకరించారు.

## కాలమానిని మరియు డైరీ ఆవిష్కరణ




**షాబాద్ జనవరి 06(ప్రజాక్షేత్రం):**

షాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో 2025 క్యాలెండర్, ఉపాధ్యాయుల గుర్తింపు కార్డులు, మరియు డైరీ ఆవిష్కరణ కార్యక్రమం ఎం ఆర్ సి షాబాద్ లో మండల విద్యాధికారి లక్ష్మణ్ చేతులమీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఉపాధ్యాయుల ఐడి కార్డులు మర్పల్లి అశోక్ మౌర్య సౌజన్యంతో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రంగారెడ్డి జిల్లా పిఆర్టియు టిఎస్ అధ్యక్షులు సామల మహేందర్ రెడ్డి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో షాబాద్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దేవీడ్ రెడ్డి, కృష్ణ, మరియు గౌరవ అధ్యక్షులు అంజన్న, మరియు రాష్ట్ర జిల్లా మండల బాధ్యులు, ఉపాధ్యాయులు ఖాజపాషా, జైపాల్ రెడ్డి, చంద్రయ్య, దశరథ్ రెడ్డి, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో ఉద్రిక్తత..

- పోలీసులకు బీజేపీ నాయకుల మధ్య తోపులాట



**శంషాబాద్ జనవరి 06(ప్రజాక్షేత్రం):**

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని ప్రైవేట్ హోటల్లో బీజేపీ నాయకుల పార్టీ సమావేశం జరిగింది. సమావేశం అనంతరం ఆరాంఘర్ వద్ద ఫ్లైఓవర్ ప్రారంభోత్సవానికి వెళ్లేందుకు కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి తో పాటు మరి కొంతమంది బీజేపీ నాయకులు వెళ్లడానికి వెళుతుండగా హోటల్ వద్ద శంషాబాద్ పోలీసులు బార్ గేట్లు ఏర్పాటు చేసి అడ్డుకుంటున్నారు. పోలీసులతో బీజేపీ నాయకులు వాగ్వివాదం పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ సమావేశానికి వెళ్లేందుకు వెళ్తుండగా పోలీసులు శంషాబాద్ ఏసీపీ శ్రీనివాసరావు, సీఐ బాలరాజు, నరేందర్ రెడ్డి తో పాటు భారీ పోలీసులు బందోబస్తుతో అడ్డుకోవడంతో పోలీసులకు బీజేపీ నాయకుల మధ్య తోపులాట ఉధృత పరిస్థితి నెలకొంది. దీంతో ఏసీపీ శ్రీనివాసరావు కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి మధ్య తీవ్ర వాగ్వివాదం చేసుకుంది. నువ్వు నన్నే అడ్డుకుంటావా నన్నే తోసుతావా అంటూ ఏసీపీ శ్రీనివాసరావు కార్పొరేటర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశానికి వెళుతుంటే అడ్డుకునే హక్కు మీకు ఎవరు ఇచ్చారంటూ బిజెపి నాయకులు పోలీసులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకోవడంతో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా పోలీసులు ప్రభుత్వానికి వత్తాసు పలకకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. మీరు అడ్డుకున్న ఫ్లైఓవర్ ప్రారంభోత్సవానికి వెళ్లి తీరుతామంటూ భీష్మించుకు కూర్చున్నారు. మా ప్రాంతంలో ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవం జరుగుతుంటే అడ్డుకోవడానికి మీరు ఎవరు అంటూ మీ దగ్గర పర్మిషన్ ఎందుకు తీసుకోవాలంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆరాంఘర్ చౌరస్తా నుండి జూ పార్క్ వరకు కేంద్ర ప్రభుత్వం నిధులతో నాలుగు కిలోమీటర్ల మేర ఫ్లైఓవర్ పనులు పూర్తై ప్రారంభోత్సవానికి సిద్ధం అయిన సందర్భంలో ఎంఐఎం పార్టీ వ్యక్తులు ఎంఐఎం పార్టీ నాయకులు ఎంఐఎం పార్టీ కార్యక్రమంలా ఎంఐఎం జెండాలు, ఫ్లెక్సీలు వేస్తున్నారని జీహెచ్ఎంసీ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంఐఎం తొత్తుల మారారు అన్నారు. ప్రజలంతా గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదన్నారు. తన కార్పొరేషన్ పరిధిలో ఉందని తనకు ప్రభుత్వం ద్వారా ఇన్విటేషన్ ఉన్న పోలీసులు కావాలనే తనను అడ్డుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా పోలీసులు నిజా నిజాలు తెలుసుకొని వ్యవహరిస్తే మంచిది అన్నారు. ఒక ప్రజా ప్రతినిధి నుంచి చూసి చూడకుండా పోలీసులు తోయడం ఎంతవరకు సమంజసం అన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి, జూదం విచ్చలవిడిగా నడుస్తుంటే పోలీసులు మాత్రం ప్రతిపక్ష నాయకులను ప్రతిపక్ష పార్టీలను టార్గెట్ చేస్తూ అడ్డుకుంటున్నారన్నారు. ప్రభుత్వం ఎవరికి శాశ్వతం కాదని ప్రభుత్వానికి వత్తాసు పలికి పోలీసులు తమ విధులను మరచిపోయి వ్యవహరిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో జ్ఞానేశ్వరి మాజీ ఎమ్మెల్యే కేస్ రత్నం, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ప్రేమ్ రాజ్, పంతంగి రాజభూపాల్ గౌడ్, అంజన్ కుమార్ గౌడ్, బుక్క వేణుగోపాల్, జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి నాయకులు శ్రీధర్, మల్లారెడ్డి, మల్లేష్ యాదవ్, కొమురయ్య, దేవేందర్, భీమార్జున రెడ్డి, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సినీ దర్శక, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజని కలిసిన మంద కృష్ణ మాదిగ



**హైదరాబాద్ జనవరి 06(ప్రజాక్షేత్రం):**

ప్రపంచంలోనే అతి పెద్ద సాంస్కృతిక కార్యక్రమమైన వేల గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శన జయప్రదం చేయడంలో భాగంగా అన్ని వర్గాల శ్రేణుల మద్దతును కూడబెట్టడం కోసం సినిమా ఇండస్ట్రీ తరఫున ప్రజాస్వామిక వాది, దళిత, పీడిత ప్రజల పక్షాన నిలబడే వ్యక్తి , సామాజిక న్యాయాన్ని కోరుకునే వ్యక్తి, ఎన్నో ఉత్తమమైన చిత్రాలను నిర్మించి దర్శకత్వం వహించిన వ్యక్తి తమ్మారెడ్డి భరద్వాజ ని హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ మార్యదపూర్వకంగా కలవడం జరిగింది. ఫిబ్రవరి 7న జరగబోయే వేల గొంతుల పాటలు లక్షల డప్పుల మాదిగల గుండె చప్పుల కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా వారిని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ గేయ రచయిత నంది అవార్డు గ్రహీత మిట్టపల్లి సురేంద్ర మాదిగ అలాగే శంభుక అవార్డు గ్రహీత నలిగింటి శరత్ మరొక ప్రముఖ గేయ రచయిత మచ్చ దేవేందర్ యువ రచయిత గాయకుడు పాటమ్మ రాంబాబు పాల్గొన్నారు.